ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# వీరి గతి?

దేశంలో, రాష్ట్రాలలో ఎన్నో ఎన్నికలు వస్తున్నాయి, పోతున్నాయి, అధికారాలు మారుతున్నాయి.కానీ! మారనిది ఒక్కటి పెరుగుతున్న నిరుద్యోగం.మరొకటి పెరుగుతూనే వున్న ధరలు. లక్షల ఉద్యోగాల కల్పన అంటూ ఎన్నికల వేళ అన్ని రాజకీయపార్టీలు ఊదరగొడుతుంటాయి.అధికారంలోకి రాగానే ఆ అంశం అసంపూర్ణంగానే మిగిలిపోతోంది.సంస్థలు, వ్యవస్థలు, వ్యాపారాలు,చదువులు అన్నీ పెరుగుతున్నాయి.ఉద్యోగ కల్పనలో సమన్వయం లోపిస్తూనే వుంది. ఈ తప్పెవరిది?పాలకులదే!రెండేళ్ల నాడు నిరుద్యోగితా రేటు 8.3శాతానికి ఎగబాకిందని 'సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ'(సీఎంఐఈ) అందించిన నివేదిక ద్వారా అర్థమవుతోంది.ఈ నివేదిక వచ్చి కూడాచాలా కాలమైంది.ఉపాధిలో సమగ్రత,సమతుల్యత ఇంకా ప్రశ్నార్థకంగానే వున్నాయి.పట్టణాల్లో నిరుద్యోగం మరింత ప్రబలుతున్నట్లు సంఖ్యలు చెబుతున్నాయి.ఈ మధ్యకాలంలోనే ఇదే అధికమని చెబుతున్నారు. పట్టణాలతో పోల్చుకుంటే గ్రామీణ ప్రాంతాలు కాస్త మెరుగ్గా ఉన్నాయి.కరోనా సృష్టించిన ఆర్థిక మందగమనం,ప్రపంచంలో వచ్చిన మార్పులు,ఉక్రెయిన్ -రష్యా యుద్ధం మొదలైనవి ఈ దుస్థితికి ప్రధానమైన కారణమని భావించాలి.కరోనా మళ్ళీ జూలు దులుపుతోందనే వార్తలు గత కొన్ని రోజుల నుంచి వినపడుతున్నాయి.పెరుగుతున్న ధరలు,డిమాండ్ మందగించడం,ఆర్థిక రికవరీ నెమ్మదించడం మొదలైన కారణాల వల్ల ఉద్యోగ,ఉపాధి అవకాశాలు దెబ్బతింటున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. నిరుద్యోగపర్వంలో రాజస్థాన్, హరియాణా,ఝార?ండ్,బీహార్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నట్లు అంకెలుచెబుతున్నాయి.ఉత్తరాది రాష్ట్రాలతో పోల్చుకుంటే దక్షిణాది రాష్ట్రాలు కాస్త మెరుగ్గా ఉన్నాయనే వార్త కాస్త ధైర్యాన్నిస్తోంది.నిన్నటి తీక్ష్ణ కరోనా కాలంలో లక్షలాదిమంది ఉపాధిని, ఉద్యోగాలను కోల్పోయారు. సాధారణ పరిస్థితులు రావాలంటే ఇంకాస్త సమయం పట్టవచ్చునని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు.ఉపాధి,ఉద్యోగకల్పనలో ప్రయాణం మందకొడిగా సాగడమేకాక, వినిమయం కూడా గణనీయంగా పడిపోయింది.తయారీ రంగం కూడా ఇంకా కోలుకోవాల్సి వుంది. ద్రవ్యోల్బణ భయాలు,సరఫరా చైన్ లోని ఇబ్బందులు తయారీ రంగంపై దుష్ప్రభావాన్ని చూపించాయి. ముడిపదార్థాల ధరలు పెరగడం,నిర్వహణ ఖర్చులు చేయిదాటిపోవడంతయారీ రంగాన్ని కుదిపేశాయి. తయారీ కార్యకలాపాలుకొంత ఆందోళనకరంగా ఉన్నప్పటికీ,ఉత్పత్తి పెరుగుతోందని సంబంధిత వర్గాలు అంటున్నాయి.ఇది కాస్త ఊరటనిచ్చే మాట.ఇది ఇలా ఉండగా,మన దేశంలో నిరుద్యోగ సమస్యే ఉండదని మన ప్రధాని నరేంద్రమోదీ బలంగా చెబుతున్నారు. స్వావలంబన సాధించేందుకు ఆత్మనిర్భర్ వైపు దేశం అడుగులు వేస్తోందని ప్రధానమంత్రి అంటున్నారు.ప్రజలంతా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తే దేశంలోని నిరుద్యోగ సమస్య తీరుతుందని జాతికి నరేంద్రమోదీ సూచిస్తున్నారు.కాకపోతే, నిరుద్యోగం పూర్తిగా సమసిపోవాలంటేమరో పాతికేళ్ళు ఆగాలని ప్రధాని అంటున్న మాటలను కూడా పరిగణలోకి తీసుకోవాలి.ప్రతిపక్షాలు మాత్రం 'మేక్ ఇన్ ఇండియా'పై మండిపడుతున్నాయి.దేశం నుంచి పలు అంతర్జాతీయ వాహన తయారీ సంస్థలు నిష్క్రమించాయని,అందుకుకేంద్ర ప్రభుత్వం తీరే కారణమని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి.గత ఐదేళ్లలో దాదాపు రెండుకోట్లమంది ఉద్యోగాలు కోల్పోయారని మీడియాలో వచ్చిన కథనాలే ప్రబలిన నిరుద్యోగితకు ప్రత్యక్ష సాక్ష్యమని విపక్షనేతలు వాపోతున్నారు.ఉపాధిలేమితో ఉత్పాతం రాకుండా చూసుకోవడం ప్రభుత్వాల బాధ్యత.సారవంతమైన పంటభూములు,అపారమైన ఖనిజసంపద,సహజవనరులు అనేకం మనకున్నాయి.వాటిని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవడంలో మనం ఎంతో వెనకబడి ఉన్నామన్నది పచ్చినిజం.పల్లెలను ఉత్పత్తి కేంద్రాలుగా మార్చి,పరిశ్రమలను, పెట్టుబడులను ఆకర్షిస్తే గ్రామీణభారతంలోఉపాధి అవకాశాలు పెరుగుతాయని నిపుణులు సూచిస్తున్నారు.ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వాలుఇంకా చురుకుగాముందుకు సాగాలి.కష్టాలను అధిగమిస్తూకొత్త అవకాశాలను సృష్టించుకుంటూ,స్పృశించని రంగాల వైపు దృష్టి సారించడం, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ఎంచుకోవడం మొదలైనవిపరిష్కార మార్గాలు.నిరుద్యోగం శాపం కారాదు.ప్రతిభకు సానబడుతూ,అవసరాలను,ఎక్కువ డిమాండ్ ఉన్న రంగాలను గుర్తిస్తూ ముందుకు సాగడం శ్రేయస్కరం.ఉద్యోగిత,ఉపాధి పెరుగుదలలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలు,వ్యక్తులు కూడా భాగస్వామ్యం కావాలి.ఏలికలు హృదయపూర్వకంగా దృష్టిపెడితే,నిరుద్యోగిత దూరమవుతుంది.సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార పార్టీ మరింత అప్రమత్తం అవ్వాలి.యువతలో నాణ్యతా ప్రమాణాలు పెరగాలి.ఉత్పాదకతను పెంచడం ముఖ్యం.జాతి నిర్మాణంలో వారిని భాగస్వామ్యులను చేయాలి. అభివృద్ధిలో కేంద్ర -రాష్ట్ర సంబంధాలు కూడా కీలకం.రాజకీయాలకు రాష్ట్రాలను తద్వారా యువతను బలిచేయడం ధర్మం కాదు.కొత్త పరిశ్రమలు, సంస్థలు,వ్యవస్థలు నిర్మాణమయ్యే క్రమంలో రాష్ట్రాలాన్నింటికి సరియైన వాటాలు దక్కాలి. వెనుకబడిన రాష్ట్రాలకు,కష్టాల్లో ఉన్న రాష్ట్రాలకు వాటాలు పెరగాలి.కొత్తరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ వైపు కేంద్రం మరింతగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

# నవ్వడం ఒక భోగం..నవ్వించడం ఒక యోగం

నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వలేకపోవడం ఒక మాయరోగం' అని తాత్వికుల అభిప్రాయం. పెద్దగా నవ్వటం అమృత హృదయుని లక్షణమని పెద్దలంటారు. నవ్వులలో రకాలు..చిరునవ్వు,...సకిలింపు, ...ఇకిలింపు, ముసి,ముసి నవ్వు, ..మూగనవ్వు, ..గుడ్డినవ్వు, ..పక,పకలు,... అట్టహాసం ఇలా నవ్వనేక రకాలు. దేనికదే సాటి. భరతముని నాట్యశాస్త్రంలో 'స్మితం, హసితం, విహసితం, ఉపహసితం, అపహసితం, అతిహసితం' అని నవ్వుని వర్గీకరించాడు. ఆధునికి సాహిత్యంలో హాస్యాన్ని కొత్తపుంతలు తొక్కించిన పానుగంటి లక్ష్మీనరసింహరావు గారుమొలక నవ్వు, మొద్దు నవ్వు, కిచకిచ నవ్వు, కిలకిల నవ్వు, ఇగిలింపు నవ్వు, సకిలింపు నవ్వు, కుండమూకుడు నవ్వు, కప్పదాటు నవ్వు, వెర్రి నవ్వు, తిట్టు నవ్వు అంటూ నవ్వుకి అనేక రూపాలిచ్చారు.నవ్వు లేదా మందహాసం లేదా దరహాసం.ఒక విధమైన ముఖ కవళిక. నవ్వులో ముఖంలోని వివిధ కండరాలు, ముఖ్యంగా నోటికి రెండువైపులా ఉండేవి సంకోచిస్తాయి. మానవులలో నవ్వు సంతోషం, ఆనందానికి బాహ్య సంకేతం. కొందరు నిశ్శబ్దంగా నవ్వుకుంటే, కొంత మంది బయటకు శబ్దం వచ్చేటట్లుగా నవ్వుతారు. సాధారణంగా చలోక్తులు, కితకితలు మరికొన్ని రకాల ప్రేరేపణల వలన నవ్వొస్తుంది. నైట్రస్ ఆక్సైడ్ పీల్చడం వలన, కొన్ని మాదక ద్రవ్యాలు వాడడం వలన బిగ్గరగా నవ్వుతారు. బిగ్గరగా నవ్వినప్పుడు కొన్నిసార్లు కన్నీరు రావచ్చును.మానవులలో నవ్వడాన్ని మెదడు నియంత్రిస్తుంది. సంఘంలోని వ్యక్తుల మధ్య సంబంధాలలో, సంభాషణలలో ఉత్తేజాన్ని కలిగిస్తుంది. నవ్వు ఇతరుల నుండి కలయికను కాంక్షిస్తుంది. కొన్ని సార్లు ఇదొక అంటువ్యాధి లాగా ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుంది.నవ్వు కోపానికి విరుగుడు, అనేక రోగాలను దూరం చేసే మంచి టానిక్. దీనికి మించిన వ్యాయామం లేదు. శారీరకంగానూ, మానసికంగానూ ఎంతో ఆరోగ్యాన్నిచ్చి, ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండేలా చేసేది నవ్వు. నిజానికి ఇది ఒక గొప్ప ఔషధం. ప్రపంచంలో ఎక్కడైనా, ఎవరికైనా ఇది ఇచ్చే ఫలితం మాత్రం మారదు. అంతేకాదు నవ్వు పిరికితనాన్ని కూడా పోగొడుతుంది. నవ్వడం వలన శరీరంలోనున్న రోగాలన్నీ మటుమాయమవుతాయని ఆరోగ్యనిపుణులు అంటున్నారు.నవ్వు శరీరంలోని కొటికోల్ అయాన్ హార్మోన్లను విడుదల చేస్తుంది. నవ్వు వల్ల ఎండార్ఫిన్ అనే హార్మోన్ ఉత్పత్తి అవుతుంది. ఇవన్నీ బాధను మరిపిస్తాయి, అనేక శారీరక, మానసిక రుగ్మతలను దూరంచేసి ప్రశాంతతను ఇవ్వడంలో ఈ హార్మోన్లు ప్రధానపాత్రను పోషిస్తాయి. మానవులలో నవ్వు, హాస్యానికి సంబంధించిన మానసిక, శరీరధర్మ శాస్త్ర ప్రభావాల గురించి తెలిపే శాస్త్ర విజ్ఞానాన్ని "జెలోటాలజీ" అంటారు

**నవ్వులలో రకాలు**

కితకితలు పెట్టి నవ్విస్తున్న బాబు చిరునవ్వు లేదా మందహాసం విరగబడి నవ్వు వికటాట్టహాసం పకపక నవ్వు వెకిలి నవ్వు సుందర మందహాసం ముసిముసినవ్వు నవ్వుగాని నవ్వు చిద్విలాసం బోసినవ్వుఇవికాక, ఆధునికి కవులు మరికొన్ని నవ్వులను కనిపెట్టారు. తలకాయ నవ్వు తల మాత్రం తెగ ఝాడిస్తూ వంచేసి కళ్లు మూసుకు నవ్వడం, లయధాటీ నవ్వు – తాళం వెయ్యటానికి వీలై ఉండేది. తుపాకి నవ్వు పెదిమల బద్ధలు చేసుకుని ఠప్పున బయల్దేరేది, కొన ఊపిరి నవ్వు – గుక్క తిరగని సమయం దాకా మాట్లాడి అప్పుడు మాట తెమలకుండా, నవ్వు రాకుండా నవ్వడం, కోతి నవ్వు – నవ్వేమో అని ఇతరులు భ్రమించేది, దాగుడు ముచ్చీ నవ్వు – అధికారి ఎవరైనా కని పెడతారేమో అనే భయంతో చప్పున ఆపేసుకోవడానికి ప్రయత్నించే టప్పటిది,సరి విషపు నవ్వు – నవ్వు జాతిలో చెడబుట్టి లోపలి ఏడుపుని ఓ ప్రక్క నుంచే వెళ్లగక్కేది, డోకె నవ్వు, దొంగ నవ్వు, కొలిమి తిత్తి నవ్వు, గుడ్స్ బండి నవ్వు ఇలా అనేకంనవ్వుతో సామెతలునవ్వు నాలుగు విదాల చేటునవ్విన నాప చేనే పండుతుంది నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు.

సేనాధిపత్యం రమేష్

# భారత సాహిత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన రచయిత ఆర్కే నారాయణ్



సాహిత్యం ద్వారా భారత దేశాన్ని బయటి ప్రపంచానికి పరిచయం చేసిన వారిలో నారాయణ్ ఒకడు. భారత దేశ ఆంగ్ల తొలి తర సాహిత్య రంగానికి చెందిన ముగ్గురు గొప్ప ఇంగ్లీషు రచయిత లలో ఆయన ఒకడు. ముల్క్ రాజ్ ఆనంద్, మరియు రాజారావులు మిగిలిన ఇద్దరు. గురువు, మిత్రుడైన గ్రహం గ్రీన్ సహాయంతో నారాయణ్ వెలుగులోకి వచ్చాడు. ఆయన రాసిన మొదటి నాలుగు పుస్తకాలను ప్రచురించ డానికి ప్రచురణ కర్తలను ఒప్పించడంలో గ్రహం గ్రీన్ ముఖ్యపాత్ర పోషించాడు. ఆయన మొదటి రచన "డెవెలప్మెంట్ అఫ్ మారిటైం లాస్ అఫ్ 17త్ సెంచురీ ఇంగ్లాండ్" అనే పుస్తక పరిచయం. 1951 సంవత్సరపు అత్యుత్తమ అసలైన నవలగా పేరొందిన "ది ఫైనాన్షియల్ ఎక్స్పర్ట్", "సాహిత్య అకాడెమీ పురస్కారం" గెలిచిన "ది గైడ్" నారాయణ్ రాసిన ఇతర నవల లలో కొన్ని. ది గైడ్ నవల హిందీ, ఇంగ్లీషులలో సినిమాగా తీయబడింది.ఆర్.కే. నారాయణ్గా పిలువబడే రాశిపురం కృష్ణస్వామి అయ్యర్ నారాయణస్వామి ( 1906 అక్టోబరు 10 – 2001 మే 13)న ఆర్.కే. నారాయణ్ మద్రాస్ (ప్రస్తుత చెన్నై) లో జన్మించాడు. ఆయన తండ్రి ఒక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు. నారాయణ్ అదే పాఠశాలలో కొన్నాళ్ళు చదివాడు. ఉద్యోగరీత్యా తండ్రి తరచూ బదిలీ అవుతూ ఉండడంతో, నారాయణ్ తన బాల్యంలో కొన్నాళ్ళు అమ్మమ్మ పార్వతి వద్ద పెరిగాడు. అమ్మమ్మ పార్వతి... నారాయణ్కు గణితం, పురాణాలు, భారతీయ శాస్త్రీయ సంగీతం, సంస్కృతం నేర్పించింది. ఆయన తమ్ముడు ఆర్.కె.లక్ష్మణ్ ప్రకారం, కుటుంబ సభ్యులు అందరు సాధారణంగా ఇంగ్లీషు లోనే సంభాషించే వారు. నారాయణ్, ఆయన తోబుట్టువులు ఏదైనా వ్యాకరణ తప్పులు చేస్తే, కుటుంబ సభ్యులు సహించేవారు కాదు. ఆయన ఒక గొప్ప భారతీయ రచయిత. ఇతడు "మాల్గుడి" అనే ఒక కాల్పనిక పట్టణాన్ని సృష్టించి దానిలోని ప్రజలు, వారి వ్యవ హారాల గురించి ధారావాహిక నవలలు, కథలు వ్రాసాడు. మాల్గుడి, నారాయణ్ సృష్టించిన ఒక కాల్పనిక, పాక్షిక నగర వాతావరణం కలిగిన దక్షిణ భారత పట్టణం. ఆయన ఈ పట్టణాన్ని సెప్టెంబరు 1930న విజయ దశమి నాడు సృష్టించాడు. మొదట ఆయన మదిలో ఒక రైల్వే స్టేషను మెదిలి, తరువాత నెమ్మదిగా మాల్గుడి అనే పేరు తట్టినట్లు ఇతడు చెప్పుకున్నాడు. రామాయణ కాలం నుండి ఉన్న నిష్కళంకమైన చరిత్ర గల పట్టణంగా మాల్గుడి సృష్టించ బడింది. శ్రీరామచంద్రుడు ఈ పట్టణం మీదుగా వెళ్ళినట్లు వ్రాయబడింది బుద్ధుడు కూడా మార్గ మధ్యంలో ఈ పట్టణాన్ని సందర్శించినట్లు వ్రాయబడింది. నారాయణ్ ఈ పట్టణానికి కచ్చితమైన భౌగోళిక హద్దులు ఎప్పుడూ పెట్టలేదు. కథలో వచ్చే సంఘటనలకు అనుగుణంగా ఊరి రూపురేఖలు తరచూ మార్చి, భవిష్యత్తు కథలకు రంగం సిద్ధం చేసేవాడు. నారాయణ్ రాసిన కథలలో అనేకం మాల్గుడి అనే ఒక కల్పిత పట్టణం భూమికగా జరుగు తాయి. మొదటి సారిగా కాల్పనిక పట్టణం... స్వామి అండ్ ఫ్రెండ్స్ నవలలో పరిచయం చేయబడింది. డా. జేమ్స్ ఎం. ఫెన్నేలీ, నారాయణ్ రాసిన అనేక పుస్తకాలు, కథల ఆధారంగా మాల్గుడి రేఖాచిత్రాన్ని రూపొందించాడు. భారత దేశములో మారుతున్న రాజకీయ పరిణామాల బట్టి మాల్గుడి కూడా మారుతూ వచ్చింది. ఆయన కథలు సామాజిక సంబంధాలని ఎత్తి చూపి, రోజూవారి జరిగే యథార్థ సంఘటనల ద్వారా పాత్రలకు ప్రాణం పోస్తాయి. 1980లలో, భారత దేశంలో జాతీయ వాదం గట్టిగా పెరుగుతున్న సమయంలో, పట్టణాలకు, ప్రాంతాలకు బ్రిటిష్ పేర్లని మార్చేయడం వంటి కార్యక్రమాలు జరుగుతూ ఉండేవి. కొంత కాలం తరువాత నారాయణ్కు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో గుర్తింపు లభించింది. "మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ ప్రెస్" ఆయన పుస్తకాలను ప్రచురించడం ప్రారంభించింది. మొదటిసారి అమెరికా దేశానికి "రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ వారి ఫెలోషిప్" మీద వెళ్ళాడు. అక్కడ మిచిగన్ స్టేట్ యూనివర్సిటీ, యూనివర్సిటీ అఫ్ కాలిఫోర్నియా, బెర్క్లీ వంటి అనేక విశ్వ విద్యాలయాలలో ప్రసంగాలు చేశాడు. ఈ తరుణంలో జాన్ అప్డైక్ ఆయన రచనను గమనించి, "చార్లెస్ డికెన్స్"తో పోల్చాడు. అనేక నవలలు, వ్యాసాలు, చిన్న కథలు రాసిన నారాయణ్, భారత సాహిత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తిగా పేరొందాడు. శశి థరూర్, శశి దేశ్పాండే, వి.ఎస్. నయపాల్, వ్యాట్ మేసన్, శ్రీనివాస అయ్యంగార్, విలియం వాల్ష్, అనితా దేశాయ్ వంటి దేశ విదేశాల విమర్శకులు నారాయణ్ రచనలపై విశ్లేషణలు చేశారు. అరవై ఏళ్ళకు పైగా రచనలు చేసిన నారాయణ్కు అనేక పురస్కారాలు, గౌరవాలు అందాయి. భారత దేశపు రెండవ అత్యుత్తమ పౌర పురస్కారమైన "పద్మ విభూషణ్" పురస్కారాన్ని ఆయన అందుకున్నాడు. పెద్దల సభ ఐన "రాజ్యసభకు నామినేట్" చేయబడ్డాడు. ఆయనకు లభించిన మొదటి పెద్ద గుర్తింపు, "ది గైడ్" నవలకు 1958లో బహూకరించ బడిన "కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు" లభించింది. 1980లో రాయల్ సొసైటీ అఫ్ లిటరేచర్ వారు "ఎ.సి.బెన్సన్ మెడల్" బహూకరించారు. ఆయన ఆ సొసైటిలో ఒక సభ్యుడు.1982లో ఇతడిని అమెరికన్ అకాడమీ అఫ్ ఆర్ట్స్ అండ్ లెటర్స్ వారు గౌరవ సభ్యుడుగా ఎన్నుకున్నారు. ఆయన పేరు పలుమార్లు సాహిత్యంలో "నోబెల్ బహుమతి"కి పరిశీలించ బడింది, కాని ఆ పురస్కారం ఇతనికి దక్కలేదు. యూనివెర్సిటీ అఫ్ లీడ్స్ (1967), మైసూరు విశ్వ విద్యాలయం (1976), ఢిల్లీ విశ్వ విద్యాలయం (1973) మొదలైన విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ ఇచ్చి గౌరవించాయి. సాహిత్య రంగానికి చేసిన సేవకు గుర్తింపుగా నారాయణ్ భారత "రాజ్య సభ"కు ఆరు సంవత్సరాల కాలానికి నియమితు డైనాడు.ఆయన మరణించడానికి ఒక సంవత్సరం ముందు, 2000లో భారత దేశపు రెండవ అతి గొప్ప పౌరపురస్కారం "పద్మ విభూషణ్" ఆయనను వరించింది. మైసూరులో ఆయన నివసించిన గృహాన్ని 2016లో ఇతని గౌరవ సూచకంగా ఒక మ్యూజియంగా మార్చారు.

రామ కిష్టయ్య సంగనభట్ల

# మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం

దేశాభివృద్ధికి 'సౌభాగ్యానికి 'ప్రజారోగ్యంముఖ్యమైంది.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ఆరోగ్యం అంటే శారీరక మానసిక 'సాంఘిక 'ఆధ్యాత్మిక 'కుశలత అంతే కానీ కేవలం ఒక వ్యాధి గాని వైకల్యం కాని లేకపోవడం మాత్రమే కాదుఅని పేర్కోవడం గమనార్హం. మానసిక ఆరోగ్యం ఆర్థిక వ్యవస్థలో ఉత్పాదక శక్తిని ఉత్పత్తినిపెంపొందిస్తుంది.మానసిక ఆరోగ్యం మానసిక శ్రేయస్సుకు పునాది లాంటిది.జాతిలో శ్రామిక సామర్థ్యం ఇనుమడించి సమర్థవంతంగా పనిచేయడానికి దోహదపడుతుంది. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏట అక్టోబర్ 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తుంది. 1992లో ప్రారంభమైన ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో ప్రపంచ మానవాళి మానసిక ఆరోగ్య ప్రాధాన్యత పాటించాల్సిన ' ఆరోగ్య సూత్రాలు 'జాగ్రత్తలు మనోధైర్యం 'ఆత్మస్థైర్యముమొ" అంశాలపై చర్చలు సమావేశాలు నిర్వహిస్తారు.ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2024 నినాదంపనిచేసి ప్రదేశాల్లో మానసిక ఆరోగ్య అంశం తీసుకుని యాజమాన్యాలు మార్గ నిర్దేశనాలిస్తూ ఆరోగ్య అసమానతలు రూపుమాపిలనే లక్ష్యంతో ముందుకు సాగడం. శారీరిక మానసిక ఆరోగ్యమే మానవ ప్రగతికి తొలి మెట్టు అనే అంశాన్ని ఇతివృత్తాన్ని తీసుకొని అనేక కార్యక్ర మాలను నిర్వహిస్తారు.ఆరోగ్యమే మహాభాగ్యం అనేది" సమాజం యొక్క జీవన విధానం కావాలి. ఆరోగ్యం బాగుంటెనే అంతా బాగుంటుంది.నేటి వేగవంతమైన జీవన విధానంలో మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అంటున్నారు. మానసిక వైద్య నిపుణులు. నాటి కాలాన్ని బట్టి పెద్దలు ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు. కాని ఇప్పటి పరిస్థితులు వేరు.పోటీబి టెన్షన్"హైటెక్ యుగంలో మానవజీవితం పరుగుల మయమై "పోటీ" నెలకొన్నది. ఉదయం మేల్కొనప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ఒకటే టెన్షన్ టెన్షన్ .ఉరుకుల పరుగుల జీవితం కనీసం కుటుంబ సభ్యులతో సైతం గడుపలేని దయనీయ పరిస్థితులు నెలకొన్నాయి. యువత మానసిక సమస్యలు నేడు ఔత్సాహిక యువ తరంలో శారీరక సమస్యలతో పాటు మానసిక సమస్యలు ఉన్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. కొందరు మానసిక సమస్యలు బయటకు చెప్పుకోలేక లోలోపల సత మతమౌతున్నారని ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి.మారిన సామాజిక' ఆర్థిక సాంస్కృతిక' సాంకేతిక మార్పుల వల్ల మానవులు ఎన్నో ఒడిదొడుకులు ఎదురుకొంటున్నారు. పోలికత్వం – పోటీతత్వం కాలానుగుణంగా అన్నివిషయాలలో మానవుడు వేగాన్ని పెంచాడు. అన్నిరంగాలలో సంపూర్ణ "పోలికత్వం " "పోటతత్వం" పెరిగి పోయి భౌతిక సంపదపై మోజు పెరిగింది. అందరికంటె . ఎక్కువ ఆర్థిక సంపద కలిగివుండాలన్న "వాణిజ్యవాద" రాజ్యమేలుతుంది.భౌతిక సంపదపట్ల కాంక్ష పెరిగి బౌద్ధిక తాత్వికత తరిగి 'నైతికతక మానవీయ విలువలు క్షీణించి మానసిక ఆందోళన ఒత్తిడి మనిషి పాలిటి శాపంగా పరిణమించింది. ఈనేపథ్యంలో మానసిక ఆరోగ్యం ప్రాముఖ్యతను సంతరించుకుంది. జీవిత లక్ష్యాలను సాధించడానికి ఆనందంగా జీవించేందుకు శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఆరోగ్యం బాగుండేలా చూసుకోవాలి.ఇందుకు కావలసిన అవగాహన చైతన్యం ప్రజల్లో కలిగించి అప్రమత్తంగా ఉండేందుకు కార్యాచరణ ప్రణాళికలను రుపొందించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలి .మానసిక ఆరోగ్యాన్ని అశ్రద్ద చెసిన చికిత్సను మధ్యలో ఆపి వేసిన అదుపు తప్పే ప్రమాదం వుంది. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు మానసిక ఆరోగ్యం పై తీవ్ర ప్రభావ చూపిస్తాయి.ఆరోగ్య సూత్రాలపై అవగాహన మానసిక ఆరోగ్యం శారీరక ' ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది.మానవుడు శారీరక మానసిక ధారుడ్యత పట్ల అప్రమత్తంగా ఉండేందుకు అవసరమైన ఆరోగ్య సూత్రాల పట్ల అవగాహన కలిగి ఉండాలి. మానసిక వ్యాధుల మీద చర్చ జరగాలిమానసిక రోగం చెబితే చాలా మంది బయంతో వణికి పోతారు.మానసిక జబ్బు గురించి బాహాటంగా చర్చించడానికి .చెప్పుకోవడానికి సంకొచిస్తారు తమలో తాము మదన పడి వ్యాధి తీవ్రతను పెంచుకునే థొరిణి పెరిగిందని ఆరోగ్య సర్వేలు చెబుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 450 మిలియన్ పైగా మానసిక రుగ్మతలతో సతమతమౌతున్నారని వైద్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. విశ్వ వ్యాప్తంగా 13% అనారోగ్యాలు మానసిక సంబండమైనవిగా గుర్తించారు. ప్రపంచ స్థాయిలో మానసిక ఆందోళనలతో ఏడాదికి 8 లక్షల మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మానసిక బలహీనలతో79% ఆత్మహత్యలు దిగువ పేద మధ్యతరగతి కుటుంబాల్లో నమోదైనాయి. మానసిక రోగులకు ట్రీట్మెంట్ కొరకు ప్రపంచ వ్యాప్తంగా 16 ట్రిలియన్స్ డాలర్ల ఆర్థిక భారం పడుతుంది.2020 నాటికి ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం 45 కోట్ల మంది ప్రజలు మానసిక దుర్బలత్వంతో' వైకల్యముతో బాధపడుతున్నారు. రాను రాను ఈ సమస్సతీవ్రమయ్యే సూచనలున్నాయి. మానసిక ఒత్తిడి అనేది రెండవ అతిపెద్ద తీవ్రమైన వ్యాధిగా మారి ప్రజల మీద ఆర్థిక భారాన్ని మోపుతోంది.( ముర్రే అండ్ లోపెజ్) 1996 లో జరిపిన అధ్యయనం ప్రకారం అభివృధి చెందిన 'అభివృధి చెందుతున్న దేశాలలో ఒత్తిడి పెరిగి మానసిక సమస్యలు తీవ్రమై మానసిక వ్యాధుల.వైద్య ఖర్చులు మోయలేని ఆర్థిక భారాన్ని కలిగిస్తుంది తన పరిశోధనలో చెప్పాడు.మానసిక వైద్య నిపుణుల అంచనాలుమానసిక వైద్య నిపుణుల అంచనా ప్రకారం 40 శాతం మంది పిచ్చి వాళ్లే ఉన్నారని వైద్యారోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి. వాస్తవానికి సమాజములో 2.శాతం మంది మాత్రమే మానసికంగా ఫీట్ గా ఉన్నట్లు అంచనాలు తెలుపుతున్నాయి. మానసిక వైకల్యం వచ్చిన వారిలో సగానికి పైగా 14 ఏళ్ల లోపు వయసు నుంచి ఈ సమస్య ప్రారంభమౌతుంది .మొత్తం 20 శాతం మంది బాల బాలికల్లో ఈ అవలక్షణం ఉన్నట్లు తేలింది.భయంకర సంఘటనలు సామాజిక పరిస్థితుల కారణంగా మానసిక వైకల్యం చెందడం సర్వ సాధారణ కారణంగా చెబుతున్నారు. మానసిక రుగ్మతలు బిరకాలు మన సమాజములో వింత ప్రవర్తనలు వింత పోకడలు ఉన్న వ్యక్తులు కనిపిస్తుంటారు. ఒకరికి డబ్బు పిచ్చి' ఒకరికి తిండి పిచ్చి ' నగల పిచ్చి' ఆస్తుల సంపాదన పిచ్చి' సినిమాలు విపరీతంగా చూడడం' నటన పిచ్చి 'గొప్పలు చెప్పుకునే పిచ్చి' ఆడంబరాలకు పోయే పిచ్చి' వివిధ రకాల. మానసిక రుగ్మతలు వున్న వారుమన చుట్టూకనిపిస్తుంటారు. అవధులు దాటిన అలవాటు లక్షణం పిచ్చి కింద పరిగణిస్తారు. మానసిక వైఫల్యాలువైద్య పరిభాషలో మానసిక వైపల్యాలు అనేక రకాలు గా పెరుకొంటారు. డిప్రెషన్ 'యంగ్సిటి 'యాంగ్సిటి నురోసిస్ 'బైపోలార్ డిజార్డర్ సోషల్ 'యంగ్సిటీ డిజార్డర్పానిక్ డిజార్డర్ 'అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ 'పోస్ట్ ట్రామా టెక్ డిజార్డర్' ఫోబియా 'మానియా' స్క్రిజోఫెనియ' డిల్లుషన్ డిజార్డర్ స్లీప్ డిజార్డర్ ' ఇన్ఫరియారిటీ' కాంప్లె క్స్'సుపిరియారిటీ కాంప్లెక్స్ ' అడ్డిక్షన్ 'ఇల్లుషన్ 'లాంటి మానసిక వైకల్యాలు వుంటాయి. మానసిక ఉద్రిక్తతలను తగ్గించుకో కపోవడం వల్ల నిగ్రహశక్తి కోల్పోవడం వల్ల మానసిక రుగ్మతలు పెరుగుతున్నాయి . కష్ట కాలంలో (సమయములో) క్లిష్ట పరిస్థితుల్లో ఒత్తిడి కి లోనుకాకుండా కుంగి పోకుండా మనోధైర్యం తో ఆలోచనలు చేస్తే మెదడు సక్రమంగా పనిచేస్తుందని వైద్యులు సలహా ఇస్తుంటారు . మానసిక ఒత్తిడి విషవలయంలో పడకుండా ఓరుపు 'సహనం 'ప్రశాంతత నిగ్రహ 'అలవరుచుకోవాలి.

**మానసిక ప్రశాంతతబి జీవనశైలి**

మానసిక ప్రశాంతత జీవన శైలి కావాలి.రోజు వ్యాయామం 'మెడిటేషన్ 'సోషల్ ఇంటరాక్షన్ ' పౌష్టిక ఆహారం 'రిలాక్సేషన్ ఎక్సర్సైజ్ ' మనసుకు హాయి నిచ్చే సంగీతం వినడం .భజన ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వామ్యం కావడం. పెద్ద., సమస్యలు వచ్చినప్పుడు ఆందోళనకు గురికాకుండా కుంగి పోకుండా ఉద్రిక్తతలకు లోనుకాకండ మనసును దృఢంగా వుంచుకోవాలి.ప్రతి సమస్యకు పరిష్కారం వుందన్న విషయాన్ని బలంగా నమ్మాలి. మన పట్ల మనకు నమ్మకం వుండాలి. సహనంతో సమస్య పరిష్కార మార్గాలనుఅనుసరించాలి.ఇలా చేస్తే మానసిక రుగ్మతలు అనారోగ్య సమస్యలు మన దరి చేరవని మానసిక వైద్యులు చెబుతున్నారు. క్లిష్టతరమైన సమస్యలు వస్తే తల మునకలు కాకుండా తోటి వారితో షేర్ చేసుకొని వారి సహాయం సలహా తీసుకుంటే ఆందోళన ఒత్తిడి తగ్గుతుంది. అందని వాటికి అర్రులు చాచడం నెరవేరని సాధ్యం కాని పనుల గురించి ఆలోచించడం మానుకోవాలి.ఆందోళన చెందకుండ మనసును దృఢంగా వుంచుకోవాలి.

**వృద్ధుల్లో మానసిక కుంగు బాటు ఎక్కువ**

ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం' నవ నాగరికత' విదేశీ సంస్కృతి 'విదేశీ చదువులు' విదేశీ కొలువల పై పెరిగిన క్రేజీ వల్ల వృద్ధాప్యంలో వుండే ఒంటరి తల్లి తండ్రుల సంఖ్య రోజురోజుకు పెరిగి పోయింది. ఆత్మీయత కరువై' ఆంథొళన ఒత్తిడి వారికి శాపంగా పరిణమించింది ఈ స్థితి వల్ల చాలా మంది వృద్దులు మానసిక వ్యాధులతో ఆసుపత్రుల్లో చేరేవారి సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆరోగ్య సర్వేలో తేలిన నిజం. వృద్ధులతో పాటు మధ్య వయసు వారిలో కూడా మానసిక వ్యాధులు వస్తున్నాయి.మానసిక చికిత్స కేంద్రాలకు వచ్చే వారిలో వృద్దులు 25 శాతం మంది ఉన్నారని సర్వేలో తేలింది. వృద్దులు ఎక్కువగా డిప్రెషన్ 'నిద్రలేమి 'ఆందోళన కుంగు బాటు'డిమెన్షయా లాంటి 'మానసిక రుగ్మతలతో ఆసుపత్రుల కువస్తున్నారు.వృద్దాప్యంలో మానసిక అనారోగ్యం కలుగకుండా జాగ్రత్తలు పాటించాలి. కుటుంబ సభ్యులు వృద్ధుల పట్ల ప్రేమ' ఆదరణ చూపించాలి . సకాలంలో వైద్య 'ఆరోగ్య సలహాలు తీసుకొని చికిత్స చేయించుకోవాలి.మానసిక సమస్యలు ఏర్పడితే వయసుతో సంబంధం లేకుండా సైక్రటిస్ట్( మానసిక వైద్యుని) వద్ద చికిత్స తీసుకోవాలి. వాయిదా వేయడం మానుకోవాలి.

**ఓర్పు 'సహనం ' సంతృప్తి' పాటించాలి**

సమాజం వేగంగా పరుగెడుతుంది.ఉరుకుల పరుగు ల జీవితం లో ఓర్పు' సహనం సమన్వయం 'అలవాటు చేసుకోవాలి. అల్పకాలములో అత్యధిక ధనికులు కావాలని ప్రపంచాన్ని జయించాలని జీవితములో నిరంతరం పరుగులు పెడుతున్నారు. ఈ వేగములో పడికుటుంబ సభ్యులను అయిన వారిని పట్టించుకోవడం లేదు.ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు.

**భంధాలను తెంచుకోవద్దు**

బంధాలను అనుబంధాలను మరిచిపోతున్నారు."జీవితంలో వేగం ఉండాలి కాని వేగమే జీవితం కాకూడదు".కష్టాల్లో బాధల్లో మన వాళ్ళు ఆత్మీయులు తోడుంటే ఆ ధైర్యమే వేరుగా ఉంటుంది. డబ్బులు పోతే మళ్ళీ సంపాదించవచ్చు .బంధాలు అనుబంధాలు తెంచుకుంటే తిరిగి రావు.

**నవ్వుతూ జీవించాలి**

వ్యసనాలకు స్వస్తి చెప్పి నవ్వుతూ నవ్విస్తూ జీవిస్తే ప్రశాంతత చేకూరి మానసిక సమస్యలు రావు.కష్టాలు సమస్యలు బాధలు మన జీవితములో అంతర్భాగాలు అవి వుంటూనే ఉంటాయి. వాటితో సహజీవనం చెయ్యల్సిందే .వాటికి భయపడకుండా మనోధైర్యం తో ఎదురుకోవాలి. చింతన మానుకొని ప్రశాంతతను పెంచుకొని శాంతియుత జీవనం కొనసాగిస్తే మానసిక ఆరోగ్యం మన సొంతమవుతుంది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే వుంది .మానసిక ఆరోగ్యమే మహాభాగ్యము అనేది మన జీవన శైలి కావాలి. ప్రభుత్వాలు బికృషి మానసిక ఆరోగ్య విధానాలు కేవలం మానసిక వైకల్యాలు పరిమితం కాకూడదు."మానసికఆరోగ్యమే" కేంద్రంగా వైద్య ఆరోగ్య విధానాలు రూపొందించాలి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సభ్య దేశాల వైద్య 'ఆరోగ్య విధానాలను సమన్వయం చేసుకుంటూ కాలానుగుణంగా వస్తున్న వైద్య విధానాల పట్ల అవగాహన చైతన్యం కలిగిస్తుంది. వివిధ ప్రభుత్వాలు అమలుచేస్తున్న వ్యూహాలను ప్రణాళికలను ఏకీకృతం చేస్తూ సంఘటిత పరుస్తోంది. మానసిక ఆరోగ్యం కోసం ప్రభుత్వ సమాజం సమిష్టి కృషి చెయ్యాలి.

**పిల్లల మనోవికాసానికి చర్యలు చేపట్టాలి**

భవిష్యత్ మానవ వనరులైన పిల్లల మనోవికాసానికి చేయూతను ఇచ్చే కార్యాచరణకుపూనుకోవాలి.పిల్లల పెంపకం 'చైల్డ్ సైకాలజీ 'అంశాల మీద టీచర్స్ కు తల్లి తండ్రులకు అధ్యాపకులకు "శిక్షణ కేంద్రాలు" ఏర్పాటు చెయ్యాలి. మానసిక ఆరోగ్యం పట్ల యూనివర్సిటీలలోఅద్యయనం పరిశోధనకు ప్రభుత్వం బడ్జెట్ కేటాయించాలి.

**ఆర్థిక సమస్యల పరిష్కారం ప్రభుత్వ కృషి**

పేదరికం "నిరుద్యోగం 'ఆర్థిక అసమానతలు 'ప్రాంతీయ అసమానతలు 'సామాజిక అంతరాలు స్త్రీ 'పురుష 'లింగ వివక్షత 'ఉమెన్ ట్రాఫికింగ్ బాలకార్మిక వ్యవస్థ 'వెట్టి చాకిరి మొన్నగు సామాజిక 'ఆర్థికసమస్యలనుపరిష్కరించిజీవన భద్రత 'భరోసాకు కావలసిన సామాజిక ,'ఆర్థిక రాజకీయ వాతావరణం ప్రభుత్వాలు కలిపించాలి.సాంఘికంగ.ఆర్థికంగా "మహిళలకు సాధికారిత "కలిపించాలి.

**వయో వృద్ధులకు సాంఘిక సహాయాలు అందించడం** డే సెంటర్స్ "ఓల్డ్ ఏజ్ హోమ్స్" నేలకొల్పాలి. పాఠశాలలో మానసిక' ఆరోగ్యాన్ని పెంపొందించే పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టాలి. **కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలి** :పనిచేసే చోట మానసిక ఆరోగ్య సంరక్షణ కొరకు "కౌన్సిలింగ్ కేంద్రాలు' 'నెలకొల్పి సుశిక్షితులైన వైద్య ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చెయ్యాలి. గ్రామీణ ప్రాంతాలలో ఉచిత మానసిక ఆరోగ్య శిబిరాలు ప్రభుత్వం నిర్వహించాలి.

నేదునూరి కనకయ్య







# స్వర్ణరథంపై ఊరేగిన దేవదేవుడు



శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 6వ రోజైన బుధవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో పయనిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరు మాడవీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు. స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల- లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూబీ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని భక్తుల విశ్వాసం స్వర్ణ రథోత్సవంలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు దంపతులు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జెఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, సివిఎస్ఓ శ్రీధర్, సిఇ సత్యనారాయణ, ఆలయ కార్యనిర్వహణాధికారి లోకనాథం,తదితర అధికారులు పాల్గొన్నారు.




# హనుమంత వాహనంపై కోదండ రామునిగా శ్రీ మలయప్పస్వామి



**తిరుమల,అక్టోబరు 9 (ఆంధ్రప్రత్రిక):**శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు బుధవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

## హనుమంత వాహనం-భగవత్ భక్తి ప్రాప్తి

హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్త్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్పస్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, టీటీడీ అధికారులు, ప్రముఖులు పాల్గొన్నారు.





## హనుమంత వాహన సేవలో భక్తులను ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శన

తిరుమలలో శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆరవ రోజు బుధవారం ఉదయం హనుమంత వాహన సేవలో టిటిడి హిందూ ధర్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాల కళాకారులు తమ సంప్రదాయ కళలను చక్కగా ప్రదర్శించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో పాటు కర్నాటక, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, తమిళనాడు, తొమ్మిది రాష్ట్రాల నుండి 18 కళా బృందాలు, 468 మంది కళాకారులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్య కళాశాలకు చెందిన విద్యార్థులచే భరతనాట్యం, హైదరాబాదుకు చెందిన జానకి బృందం ఆధ్వర్యంలో కరియా నృత్యం, విశాఖపట్నంకు చెందిన సురేఖ బృందం ప్రదర్శించిన మహిషాసుర మర్ధిని నృత్యం వీక్షకులను కట్టిపడేసింది. కర్నాటకకు చెందిన జ్యోతి హెగ్డే గీతా గోవిందం నృత్యం, ఇందు బృందం ప్రదర్శించిన ఆంజనేయ నమనం నేత్రపర్వంగా సాగింది. మహారాష్ట్రకు చెందిన కళా బృందం ప్రదర్శించిన మరాటీ నృత్యం, పంజాబ్ కు చెందిన గోవిందమ్మ బృందం ప్రదర్శించిన పంజాబీ నృత్యం, ఉత్తరప్ర దేశ్‌కు చెంది న ఉమా శంకర్ బృందం ప్రదర్శించిన బసంత రాస్ అనే జానపద కళ, బెంగాల్ కు చెందిన పార్థసారథి బృం దం ప్రదర్శించిన బెంగాల్ నృత్యం, తిరుపతికి చెందిన డాక్టర్ గాయత్రీ బృందం ప్రద ర్శించిన శ్రీరామ పట్టాభిషేక ఘట్టం ఆకట్టుకున్నాయి. కడపకు చెందిన విజయ శాంతి బృందం ప్రదర్శించిన భరత నాట్యం, తమిళ నాడుకు చెందిన ధనల క్ష్మి, పాకాలకు చెంది న లీలారాణి, అనకాపల్లికి చెందిన కె.పార్వతి, కోలాటం, రైల్వేకోడూరుకు చెందిన సుజన కోలాటం, నెల్లూరుకు చెందిన ఆర్.శ్యాలినీ రాణి, విశాఖపట్నంకు చెందిన కె.సుజాత, తిరుమలకు చెందిన డి.శ్రీనివాసులు బృందాలు భక్తులను ఓలలాడించాయి.















## "పల్లె పండుగ" పై హర్షం వ్యక్తం చేసిన జనసేన నేత దాసరి రవి శంకర్



**కడప అక్టోబర్ 09 (ఆంధ్రపత్రిక):** సమగ్ర గ్రామీణాభివృద్దే లక్ష్యంగా ఈనెల 14 నుండి ప్రారంభించే పల్లె పండుగ వారోత్సవాల్లో 4,500 కోట్లతో 30 వేల అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్నట్లు ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ వెల్లడించడం పట్ల జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు రాష్ట్రవ్యాప్తంగా పల్లె పండుగ వారోత్సవాల నిర్వహణపై కలెక్టర్లు, ఇతర జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కళ్యాణ్ ఆదేశాలు జారీ చేశారన్నారు .4500 కోట్ల పనులకు గ్రామ సభల్లో పంచా యతీలు, తీర్మానాలు చేశాయి. ఆమోదించిన పనులు వారోత్స వాల్లో ప్రారంభించాలి. ఈ చేపట్టిన పనులు సంక్రాంతి లోగా పూర్తి చేసి మళ్లీ సంబరాలు చేసుకోవాలని పవన్ కళ్యాణ్ సూచించారని తెలిపారు

## ఉక్కు పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మించాలి అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ



**కడప అక్టోబర్ 09 (ఆంధ్రపత్రిక):** విభజన చట్ట ప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయవలసిన ఉక్కు పరిశ్రమను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సేయిల్ ఆధ్వర్యంలో నిర్మించి నిరుద్యోగ తీవ్రతను తగ్గించాలని అఖిలభారత ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందర రామరాజు డిమాండ్ చేశారు.బుధవారం కడప నగరంలో జరిగిన రాయలసీమ జిల్లాల వర్క్ షాప్ సమావేశం లో ఆయన మాట్లాడుతూవిభజన చట్టప్రకారం కడప జిల్లాలో ఏర్పాటు చేయాల్సిన ఉక్కు పరిశ్రమ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్రక్షల వల్ల వెనుకకు పోతుందని, ఎన్నికల సమయంలో మాత్రమే ఉక్కు పరిశ్రమలు నిర్మిస్తామని హామీలు ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే పరోక్షంగా ప్రత్యక్షంగా వేలాదిమందికి ఉపయోగ అవకాశాలు దొరుకుతాయని నిరుద్యోగుల సంఖ్య తగ్గించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం అలాంటి కృషి చేయకుండా కడప జిల్లా పై నిర్లక్ష్యం చూపించడం తగదన్నారు. రాష్ట్రంలో రాయలసీమ వాసులే ముఖ్యమంత్రులు అయినప్పటికీ రాయలసీమలో పరిశ్రమలు స్థాపించడంలో ఘోరంగా వైఫల్యం చెందారని వారు వాపోయారు. ఈ సమావేశంలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీరం సుభాష్ చంద్ర రెడ్డి, పార్టీ రాయలసీమ కన్వీనర్ జయవర్ధన్, అఖిలభారత అగ్రగామి మహిళా సమితి రాష్ట్ర కో కన్వీనర్ సుబ్బమ్మ, పార్టీ సీనియర్ నాయకులు ప్రదీప్ రెడ్డి, అనంత పురం జిల్లా పార్టీ నాయకులు పృథ్వి, సత్యసాయి జిల్లా పార్టీ నాయకులు పోతులయ్య, అఖి లభారత విద్యార్థి బ్లాక్ కడప జిల్లా కన్వీనర్ రాజేంద్ర, నాయకులు అజ్మతుల్లా, చరణ్, తదితరులు పాల్గొన్నారు

## ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం అందజేత



**హిందూపురం, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** స్థానిక ఎమ్మెల్యే బాలయ్య బాబు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 19వ వార్డు ఇంచార్జ్ హనుమంతు పట్టణంలోని విద్యా నగర్ లో వెలసిన ఏడుగురు అక్కమ్మ ఆలయ అభివృద్ధికి రూ. లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు లక్ష రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మురళి, వాసు,టైలర్ అశ్వత్,శ్రీను, మహేష్,నాగేంద్ర, మారుతి, తిమ్మ,మహిళలు పుష్ప, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు పరచాలి



**కడప అక్టోబర్ 09(ఆంధ్రపత్రిక):** ముఖ్య మంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో తమ వాలంటీర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ వైఎస్సార్ కడప జిల్లా ఇన్చార్జి సయ్యద్ ఇస్సాక్ అహ్మద్ కోరారు బుధవారం స్థానిక వైఎస్సార్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తమ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వాలంటీర్ వ్యవస్థను తీసుకు రావడంతో తమ లాంటి పేదలకు ఎంతో మందికి ఉద్యోగాలు వచ్చాయని దాని ద్వారా తాము కుటుంబ జీవనం సాగించే వారమని చెప్పారు గత నాలుగు నెలలుగా జీతాలు రాక పోవడంతో తాము ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు తాము ప్రజలకు ఎంతో సేవ చేశామని చెప్పారు అయితే చంద్రబాబు మీ ఉద్యోగాలు ఉంటాయని జీతం రూ 10 వేలు పెంచి మీ సేవలు వినియోగించు కుంటామని హామీ ఇచ్చారని చెప్పారు ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని వాపోయా రు.తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.ఇటీవల విజయవాడ వరద బాధితులకు కూడా సేవ చేశామని చెప్పారు ప్రస్తుత టిడిపి ప్రభుత్వం గ్రామ వార్డు వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు తమకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు ఈ సమావేశంలో వాలంటీర్లు బాల గంగయ్య, రాము, సుబ్బారెడ్డి, సుధీర్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు

# ఎగ్జిబిషన్లు చిన్నారుల్లో సృజనాత్మకతను పెంపొందిస్తాయి

## జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి




**కడప అక్టోబర్ 09 (ఆంధ్రపత్రిక):** పిల్లల్లో సృజనాత్మక ఆలోచనలు చిగురింపజేయడానికి స్పేస్ వీక్ -2024" లాంటి ఎగ్జిబిషన్ లు ఎంతో దోహదపడుతాయని.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నా రు.కడప నగర సమీపం లోని కేఎస్ఆర్ఎం ఇంజి నీరింగ్ కళాశా లలో.. ఇస్రో, కేఎస్ఆర్ఎం విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన "ఇస్రో స్పేస్ వీక్ -2024" ముగింపు కార్యక్రమానికి జిలా కలెక్టర్ శివశంకర్ లోతేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా.. షార్ డిప్యూటీ డైరెక్టర్ రమేష్ బాబు, ఏపీపీబి జోనల్ ఆఫీసరు ఎస్.ఎస్. మురళి, షార్ ఎస్డిఎస్సీ జీఎం వి. కృతి వాసన్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పేస్ వీక్ లాంటి ఎగ్జిబిషన్ వల్ల పిల్లల్లో సృజనాత్మక ఆలోచనలు చిగురిస్తాయన్నారు. సరికొత్త ఆలోచనలు.. శాస్త్ర సాంకేతికత పురోభివృద్ధి, పరిణా మాలకు నాంది. పలుకుతా యన్నారు. విద్యార్థుల్లో వెలిగే ప్రతి చిన్నపాటి ఐడియా కూడా వారి ఆలోచనా విధానం పరిశోధన వైపు అడుగులు వేయడం సాధ్యం అవుతుంద న్నారు. ఈనెల 7వ తేదీ నుంచి 9 వరకు జరిగిన వరల్డ్ స్పేస్ వీక్-2024 కార్యక్రమంలో భాగంగా స్పేస్ - వెదర్ చేంజ్ అనే థీమ్ తో వర్క్ షాప్, సైన్స్ ఎగ్జిబిషన్, ఎలక్యూషన్, ఎస్సే రైటింగ్, షార్ట్ ఫిల్మ్. సైన్స్ నమూనాలు ప్రదర్శించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రైవేట్ అండ్ గవర్నమెంట్ స్కూల్స్ నుంచి 9948 విద్యార్థులు, 25 మంది ఇస్రో సైంటిస్టుల సహాయ సహకారాలతో విజయవంతం చేయడంపై జిల్లా కలెక్టర్ అభినందించారు. వివిధ అంశాలపై జరిగిన కాంపిటీషన్స్ విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ జ్ఞాపకలు, సర్టిఫికెట్లను ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో కేఎస్ఆర్ఎం ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎస్.ఎస్. మూర్తి, వైస్ ప్రిన్సిపల్ టీ.ఎన్ ప్రసాద్, కల్చరల్ క్లబ్ కోఆర్డినేట్ డాక్టరు వీర శంకర్, కాలేజ్ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేట్ సురేష్ బాబు, కమిటీ మెంబెర్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది

## వ్యవసాయ అధికారి పి.ప్రసన్న



**మైదుకూరు అక్టోబర్ 09 (ఆంధ్రపత్రిక):** మైదుకూరు మండలం లోని అన్నలూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం వ్యవసాయ అధికారి ప్రసన్న మాట్లాడుతూ వివిధ పంటల్లో విత్తన శుద్ధి మినుములో మేలైన రకాల ఎంపిక జొన్నలు కత్తెర పురుగు నివారణ గురించి కందిలో పురుగు నివారణ కొరకు ఇమిడా క్లోప్రి.ఎడ్ రెండు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని వారు పేర్కొన్నారు అదేవిధంగా రైతులకు అందుబాటులో ఎరువులు యూరియా పొటాష్ రైతు సేవ కేంద్రాలలో లభ్యమవుతున్నాయని తెల్ల పొటాష్ 1493 రూపాయలకు లభ్యమవుతున్నదని కావున ఈ అవకాశాన్ని రైతులందరూ వినియోగించుకోవాలని రైతులకు తెలియజేశారు ఏ డి ఏ కృష్ణమూర్తి మాట్లాడుతూ రైతులు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయాన్ని పొందే లాగా పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి ప్రకృతి వ్యవసాయం పద్ధతులు కూడా రైతులు పాటించాలని తెలియజేశారు టమోటా పంటలు వైరస్ తెగుళ్ల నివారణ కొరకు మంచి మేలైన రకాలు నేర్చుకోవాలని ఫిరోజ్ కేవీకే శాస్త్రవేత్త తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి ప్రసన్న డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు ఇరిగేషన్లు రైతులు వినియోగించుకోవాలని తెలియజేయడమైనది అన్నలూరు వీఏఏ సిద్ధమ్మ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో బోధనేతర సిబ్బందికి దరఖాస్తుల ఆహ్వానం

### -మండలానికి చెందిన మహిళ అభ్యర్థులకే అవకాశం



**అమడగూరు,అక్టోబర్,09.(ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షా సొసైటీ పాఠశాల విద్యాశాఖ ద్వారా కేజీబీవీలో బోధనేతర సిబ్బంది పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు జిలాన్ భాష,సంపూర్ణ తెలిపారు.బుధవారం స్థానిక మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో పత్రిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ జిలాన్ భాష మాట్లాడుతూ... మండలంలోని కేజీబీవీలో టైప్-4 లో ఖాళీగా ఉన్న బోధనేతర సిబ్బంది పోస్టులైన సహాయ వంటమనిషి -02 పోస్టులకు (ఔట్ సోర్సింగ్) ఒప్పంద ప్రతిపాదకన 2024-25 విద్యా సంవత్సర కాలానికి భర్తీ చేసేందుకు అర్హులైన,ఆసక్తి కలిగిన మహిళ అభ్యర్థుల నుంచి ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తులను కోరుతున్నామన్నారు.అభ్యర్థులు 18 సంవత్సరాల వయస్సు పూర్తిచేసి ఒకటి జులై 2024,నాటికి 42 సంవత్సరాలు మించరాదని పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 47 సంవత్సరాలు,సర్వీస్ ఉమెన్ అభ్యర్థులకు 45 సంవత్సరాల వరకు మినహాయింపు ఉందన్నారు.అలాగే మండలానికి చెందిన స్థానిక మహిళ అభ్యర్థులకే ప్రాధాన్యం ఉంటుందన్నారు.అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 15వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు మండల విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని వారు తెలియజేశారు.

## చదువుల తల్లి సరస్వతి దేవిగా బోయకొండ గంగమ్మ



**చౌడేపల్లి,అక్టోబర్09(ఆంధ్రపత్రిక)** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ బుధవారం చదువుల తల్లి సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది.

ప్రముఖ శక్తి క్షేత్రంగా విరాజిల్లుతున్న, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానము నందు, ఆరవ రోజున బుధవారం ఉదయాన్నే వేద పండితులు అర్చకుల ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకము సరస్వతి దేవి అలంకారము నిర్వహించారు. రాజేశ్వరమ్మ మిద్దింటి శంకర్ నారాయణ, మాజీ ఛైర్మన్, బోయకొండ గంగమ్మ దేవస్థానం దేవి హనుమాన్ శేట్, రాందేవ్ జ్యూవెల్లర్స్, చౌడేపల్లి పద్మజ మోహన్ బాబు, శబరీష్ ఇండేన్ గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్, చౌడేపల్లి సుగుణ వేణుగోపాల్ రెడ్డి, తిరుపతి ప్రదీప్ కుమార్ రెడ్డి, తిరుపతి జ్యోతి హేమ సుందర్ రెడ్డి, పులిచెర్ల ఇందిరా దేవి ఓం ప్రకాష్, పుంగనూరు రాధా దేవి మహేంద్ర, పుంగనూరు జయలక్ష్మీ రఘునాధ రెడ్డి, పుంగనూరు కాంత లక్ష్మి సూర్య ప్రకాష్, మదనపల్లి గగన్ యాదవ్, నందన్ యాదవ్, స్కందన్ యాదవ్, చార్విక, జాహ్నవిక, కొలింపల్లి మోక్షావతి గోపీనాధ్ యాదవ్ అనంతపురము మాధవి లతా పల్లె రమేశ్, రాయచోటి శివరంజని కిషోర్, చిల్లార పేట వారు, సునీత మునీరాజ, పలమనేరు నాగలక్ష్మి వెంకట్రమణ, పెద్దపంజాణి హాసిని రెడ్డి సాగర్, పుంగనూరు మమతా రాఘవేంద్ర, బెంగళూరు వారు ఉభయదారులుగా పాల్గొన్నారు. ఉభయదారులతో గణపతి హెూమము, చండీ హెూమము నిర్వహించినారు.ఈ కార్యక్రమములో దేవస్థాన ఉప కమీషనరు కార్యనిర్వహణాధికారి ఏకాంబరం, దేవస్థాన అర్చకులు, సిబ్బంది పాల్గొని వారికి తీర్థ ప్రసాదములు అందజేసి అమ్మవారి దర్శన భాగ్యము కల్పించినారు.

## బోయకొండ గంగమ్మకు పట్టు వస్త్రాలు సమర్పించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి





**చౌడేపల్లి,అక్టోబర్09(ఆంధ్రపత్రిక)** శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మకు రాష్ట్ర మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన సతీమణి స్వర్ణమ్మ, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలు పట్టు వస్త్రాలు సమర్పించారు. వారిని ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం, పూర్ణకుంభంతో స్వాగతం పలికి దసరా మహెూత్సవాలలో భాగంగా సరస్వతి అలంకారంలో ఉన్న అమ్మవారి దర్శనభాగం కల్పించారు. యాగశాలలో వారికి పవిత్ర తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి మెమెంటుతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, జడ్పీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి, రాష్ట్ర దృశ్య కళలు అకాడమీ మాజీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు, బోయకొండ మాజీ చైర్మన్లు మిద్దింటి శంకరనారాయణ, నాగరాజు రెడ్డి, మాజీ ఎంపీపీలు రెడ్డి ప్రకాష్, రుక్మిణమ్మ, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, బోయకొండ ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు పవన్ రాయల్, పీహెచ్సీ మాజీ చైర్మన్ కళ్యాణ్ భరత్, కరణంవారిపల్లి గిరి, శ్రీరాములు, పుంగనూరు చౌడేపల్లి మండలాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగి వ్యాయామం, నడక, యోగా అలవాటు చేసుకోవాలి




**హిందూపురం, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక)** పోస్టల్ వారోత్సవాల్లో భాగంగా బుధవారం పోస్టల్ సిబ్బంది ఫిట్ పోస్ట్ -ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని స్థానిక తపాలా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మల్లికార్జున మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి శారీరకంగా బాగా దృఢంగా ఉన్నప్పుడే తమ యొక్క ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వహిస్తారన్నారు. పోస్ట్మాస్టర్ మార్కండేయ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రతిరోజు తప్పకుండా వ్యాయామం,నడక, యోగా చేసి శారీరకంగా, మానసికంగా సిద్ధంగా ఉండాలని అలా ఉన్నప్పుడే మనకు కేటాయించిన పనిని సరైన సమయంలో సరిగా నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం హెడ్ పోస్ట్ కార్యాలయ సిబ్బంది, డివిజన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నెల వాగు చెరువు జలాలకు జలహారతి ఇచ్చి పూజలు నిర్వహించిన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ సుధాకర్ యాదవ్



**ఖాజీపేట అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక)** మండల కేంద్రమైన ఖాజీపేటలో బుధవారం రోజున తెలుగు గంగ కెనాల్ నుండి కన్నెల వాగు చెరువుకు మైదుకూరు శాసనసభ సభ్యులు పుట్టా.సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలోని టిడిపి నాయకులు తెలుగు తమ్ముళు రైతుల సమక్షంలో కన్నెల వాగు చెరువు జలాలకు హారతి నిచ్చి నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా మైదుకూరు శాసనసభ సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగు గంగా కెనాల్ నుండి కన్నెల వాగు చెరువుకు నీటిని విడుదల చేయడంతో రైతులు ప్రజలు ఆనందాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఖాజీపేట టి.డి.పి మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి. లక్ష్మిరెడ్డి మామిళ్ళ.కృష్ణారెడ్డి పుల్లయ్య నాయుడు రామానాయుడు కమలాపురం.ఫరూక్ అహ్మద్ మండలంలోని పలువురు టిడిపి నాయకులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అక్షర జ్ఞాన జ్యోతి సరస్వతి రూపంలో దర్శనం



**దేవనకొండ అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక)** దేవనకొండ మండల కేంద్రంలో శ్రీ సుంకలా పరమేశ్వరి దేవాలయం నందు శరన్నవ రాత్రుల్లో ఏడవ రోజు కార్యక్రమంలో భాగంగా సుంకల పరమేశ్వరి అమ్మవారు చదువుకు మూల కారణమైన వేదాలు నాలుగు హస్త్రాలతో శ్రీ సరస్వతి దేవి మాత వీనాను చేతపట్టుకొని వేదాలు వెల్లిస్తున్నట్టు ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా రామస్వామి దేవాలయం నందు శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాతాను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ను కనివిని రీతిలో సరస్వతి దేవిగా విశేష అలంకాలతో భక్తులకు దర్శనమిచ్చారు. ఏడవ రోజు సరస్వతీదేవి రూపంలో ప్రతి మానవుని ఆర్షడ్వ ర్గాలను జయించి జ్ఞానమనే జ్యోతి ని వెలిగించాలంటే అక్షరం అనే ఆయుధం ఆయుధమే సరస్వతిరూపం గా దాల్చిన శక్తిమాత అని పురాణాలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమంలో మహిళలు భక్తా ధులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు లయ్యారు.

## ఈనెల 12న పుట్టపర్తి శిల్పారామంలో ఘనంగా దసరా ఉత్సవాలు

**పుట్టపర్తి,అక్టోబర్,09.(ఆంధ్రపత్రిక):** కళలను పోషించడానికి,కళాకారులను ప్రోత్సహించడానికి,సంస్కృతి సాంప్రదాయాల సమాహారం అయిన శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తి శిల్పారామం నందు ఈనెల 12న విజయదశమి పండుగను పురస్కరించుకుని దసరా సంబరాలు నిర్వహిస్తున్నామని శిల్పారామం పరిపాలన అధికారి రమేష్ రెడ్డి తెలిపారు.మరి ముఖ్యంగా పండగ రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జబర్దస్ట్ ఆర్టిస్ట్ బుల్లెట్ భాస్కర్,నరేష్ మరియు ఫైమా గార్లచే గొప్ప కామిడి ప్రోగ్రామ్ మరియు చిత్తూరు జిల్లా కళాతరంగిణి వారిచే డీజే పాటలతో డ్యాన్సులు ఉంటాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలకు ఆర్థిక సహాయ సహకారాలు అందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మరియు పుట్టపర్తి పట్టణ పెద్దలకు ఏ.వో రమేష్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కావున పుట్టపర్తి పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని దిగ్విజయం చేయవలసినదిగా కోరారు.

# ఎపిలాగే హర్యానా ఫలితాలు..

(మొదటిపేజీ తరువాయి)

హర్యానా ఎన్నికల ఫలితాలు కూడా ప్రజాభిప్రాయాన్ని గందరగోళానికి గురిచేస్తున్నాయన్నారు వైఎస్ జగన్. ఇప్పటికైనా ప్రజల్లో విశ్వాసాన్ని నింపేందుకు చట్టసభ సభ్యులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. హర్యానా ఎన్నికల ఫలితాలపై వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ..'ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా ఈ ఎన్నికల ఫలితాలు ఉన్నాయి. ఏపీలోలాగే హర్యానాలో కూడా ఎన్నికల ఫలితాలు వచ్చాయి. ఫలితాలు ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నాయి. ఏపీలో ఇప్పటికే ఎన్నికల ఫలితాలపై కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. మనలాంటి ప్రజాస్వామ్యం దేశంలో ప్రజాస్వామ్యం ప్రబలంగా ఉండటమే కాకుండా అభివృద్ధి చెందేలా చూడాలి. అభివృద్ధి చెందిన దేశాలలో ఎన్నికల్లో ఇప్పటికీ బ్యాలెట్‌లనే వాడుతున్నారు. అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, స్విట్జర్లాండ్, జర్మనీ, ఫ్రాన్స్, జపాన్, నార్వే, డెన్మార్క్‌లతో సహా చాలా అభివృద్ధి చెందిన దేశాలు పేపర్ బ్యాలెట్‌ను ఉపయోగిస్తున్నాయి. అలాంటప్పుడు మనం కూడా బ్యాలెట్లకే వెళ్లటం మంచిది. అప్పుడే ఓటర్లలో కూడా వి శ్వాసం పెరుగుతుంది. ఓటర్లలో విశ్వాసాన్ని నింపేందుకు చట్టసభసభ్యులు ముందుకు రావాలి' అని కోరారు.

# వైసిపి నేతలు అనవసర ఆరోపణలు..

(మొదటిపేజీ తరువాయి)

రోజుల పాలనలో ఎన్ని మంచి పనులు చేశామో తెలుసుకోవాలన్నారు. ఇకనైనా బురద రాజకీయాలు మానుకొని చేస్తున్న మంచి పనులు గుర్తించాలన్నారు. సాక్షి తప్పుడు కథనాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని చెప్పారు. పదేపదే దుష్ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. "వరద సాయం కింద మొత్తం ఖర్చయింది రూ.601 కోట్లు. ఆహారానికి రూ.92.5 కోట్లు, తాగునీటికి రూ. 11.2 కోట్లు, మెడికల్ కేర్‌కు రూ.4.55 కోట్లు, పారిశుద్ధ్యానికి రూ.22.56 కోట్లు ఖర్చయింది. ఎన్టీఆర్ జిల్లాలో రూ.139.44 కోట్లు ఖర్చు పెట్టాం. వరదలతో తీవ్రంగా నష్టపోతే ఆదుకోవాల్సిందిపోయి.. విమర్శలు చేస్తారా? విపత్తు సమయంలో ఒకవైపు వరద, మరోవైపు వర్షపు నీటితో అతులాకుతమైంది. నాలుగు రోజులు నీళ్లలోనే ఉండటం వల్ల తాగునీటి సరఫరా లేదు. యుద్ధ ప్రాతిపదికన నీళ్లు ఇచ్చాం. ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తి కాబట్టే సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు మాకు ఆదేశాలిచ్చారు. పాలు, బిస్కెట్లు ఇలా అన్నిరకాల వస్తువులు బాధితులకు వెంటనే అందజేశాం. పారిశుద్ధ్య నిర్వహణ కోసం బయట ప్రాంతాల నుంచి 7 వేల మందిని పిలిపించాం. మున్సిపల్ కార్పొరేషన్ నుంచి 3 వేల మంది పని చేశారు. మొత్తం 10 వేల మంది నిద్రాహారాలు మానుకొని రాత్రింబవళ్లు కష్టపడ్డారు. రోడ్లు, ఇళ్లలో పేరుకున్న బురదను ఫైరింజిన్ల ద్వారా శుభ్రం చేయించాం. ప్రభుత్వం ఇన్ని పనులు చేస్తే జగన్‌కు కనిపించలేదా? పేపర్ ఉందని.. నోటికొచ్చినట్లు సాక్షిలో అవాస్తవాలు రాస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు" అని మంత్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు..

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం సూచించారు. 24గంటల్లో కమిషన్‌కు కావాల్సిన ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉన్నత అధికారులను ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై చర్చించిన క్యాబినెట్ సబ్ కమిటీ.. నాలుగోసారి సమావేశమై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల ఆధారంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణపై 60 రోజుల్లో వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# ఎపిలో మద్యం షాపుల దరఖాస్తులకు గడువు పొడిగింపు

(మొదటిపేజీ తరువాయి)

నుంచి వచ్చిన విజ్ఞప్తితో మద్యం టెండర్ల షెడ్యూల్లో మార్పులు చేశారు. ఈనెల 11 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించారు. ఈనెల 14న మద్యం షాపులకు అధికారులు లాటరీ తీయనున్నారు. ఈనెల 16 నుంచి కొత్త మద్యం విధానం అమలులోకి రానుంది. అక్టోబరు 11 వరకు మద్యం షా పుల దరఖాస్తుల గడువు విభిన్న వర్గాల నుండి అందిన వినతుల మేరకు మద్యం షాపుల కోసం నిర్దేశించిన దరఖాస్తుల సమర్పణ గడువును అక్టోబరు 11 వరకు పొడిగించినట్లు అబ్కారీ శాఖ సంచాలకులు నిషాంత్ కుమార్ తెలి పారు. అన్ లైన్ తో సహా అన్ని విధానాలలో దరఖాస్తులకు అదే రోజు సాయంత్రం 7 గంటల వరకు అవకాశం ఉంటుందన్నారు. అక్టోబరు 12,13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి,14వ తేదీన అయా జిల్లాలలో కలెక్టర్ల పర్యవేక్షణలో మద్యం షాపుల కోసం లాటరీ తీస్తారని వివరించారు. అదే రోజు కేటాయింపు ప్రకియను పూర్తి చేస్తామని, అక్టోబరు 16 వ తేదీ నుండి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రవేటు మద్యం షాపులు అందుబాటు లోకి వస్తాయని నిషాంత్‌కుమార్ పేర్కొన్నారు.

# ఆర్‌బిఐ వడ్డీరేట్లు యథాతథం

**ముంబై,అక్టోబరు 9 :** విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథా తథంగా కొనసాగించింది. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది పదోసారి. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం. రెండో త్రైమాసికంలో 7 శాతం, మూడు, నాలుగో త్రైమాసికంలో 7.4 శాతంగా ఉండే అవకాశం. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్‌లో 7.3శాతంగా వృద్ధి రేటు అంచనా వేసింది. మెరుగైన వర్షపాతం నమోదు, సరిపడా నిల్వలతో ఈ ఏడాది చివరికి ఆహార ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది. సెప్టెంబరులో రిటైల్ ద్రవ్యో ల్బణం భారీగా పెరగొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.5శాతంగా ఉండే అవకాశం ఉంది. తయారీ ఖర్చులు తగ్గడం, ప్రభుత్వ విధానాలు, దేశీయంగా పెరుగుతున్న డిమాండ్ తదితర కారణాలతో తయారీ రంగం వృద్ధి చెందుతోంది. ఆర్థిక రంగం స్థిరంగా ఉంది. బ్యాంకుల కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. యూపీఐ లైట్ వాలెట్ పరిమితి రూ.2000 నుంచి రూ.5వేలకు పెంపు దేశంలోని సామాన్య ప్రజలకు ఈసారి కూడా ఉపశమనం లేదు. ఇఓఎల పెనుభారం తగ్గలేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తన పాలసీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. యథాతథంగా, 6.50 శాతం వద్ద కొనసాగించింది. గత ఏడాది ఫిబ్రవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ తన రెపో రేటును అలాగే కొనసాగిస్తూ వస్తోంది. రెపో రేట్‌లో ఎలాంటి మార్పు చేయకుండా, యథతథంగా కొనసాగించడం వరుసగా ఇది పదో సారి. 2024లో ఇది వరుసగా ఐదోసారి. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు.

# ఎపిలో కొత్త వైద్య కళాశాలలు..

**న్యూఢిల్లీ,అక్టోబరు 9 :** రాష్ట్రంలో కొత్తగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ఇవ్వడంపై నీతిఆయోగ్ సానుకూలంగా స్పందించింది. రెండు మూడు దశల్లో 12 వైద్య కళాశాలలకు వీజీఎఫ్ ఇచ్చేందుకు హామీ ఇచ్చింది. వీజీఎఫ్‌పై నీతి ఆయోగ్ సభ్యుడు వినోద్ పాల్‌తో మంత్రి సత్యకుమార్ దిల్లీలో చర్చలు జరిపారు. ప్రతి వైద్య కళాశాల నిర్మాణానికి రూ.500 కోట్ల వ్యయం అవుతుందని, ఇందులో నిర్వహణ వ్యయమే రూ.200 కోట్లు అవుతుందని నీతి ఆయోగ్ దృష్టికి మంత్రి తీసుకెళ్లారు. ప్రస్తుతం నిర్మిస్తోన్న 12వైద్య కళాశాలలకు ఎంతమేర వీజీఎఫ్ ఇస్తారనేది మాత్రం వేచి చూడాల్సి ఉంది.

# కశ్మీర్‌కు రాష్ట్ర హోదానే..

(మొదటిపేజీ తరువాయి)

ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడతారని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే జమ్మూ-కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధానికి సమర్పిస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసగా ఉంటాయన్నారు. కొందరు నేతలు జమ్మూకశ్మీర్‌ను దిల్లీతో పోల్చడంపై ఆయన మండిపడ్డారు.

# విజయవాడలో మంత్రి ప్రజాదర్బార్

- విడిది కార్యాలయంలో వినతులు స్వీకరించిన రాష్ట్ర రవాణా,యువజన, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



**విజయవాడ,అక్టోబరు 9 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర రవాణా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి విజయ వాడ విడిది కార్యాలయంలో పలు ప్రాంతాల నుండి వచ్చిన పలువురు మంత్రికి వినతి పత్రాలు అందజేశారు. వాటిని మంత్రి స్వీకరించి సానుకూలంగా స్పందించారు. అనంతరం పలువురు నాయకులు,అభిమానులు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

# పేదలకు కేంద్రం శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తారు. కేంద్రం వందశాతం నిధులతో పోషకాహారం అందించేందుకు వీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర దేశ ప్రజలందరికీ పౌష్టికాహార హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనతోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది. దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి పోషణ్ అనే పథకం అమల్లో ఉంది. సాధారణ బియ్యంలో పోషకాలను జోడిస్తే ఫోర్టిఫైడ్ రైస్ అవుతుంది. పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలపడాన్నే ఫోర్టిఫైడ్ రైస్‌గా చెప్పుకోవచ్చు. ఆహారాన్ని బలవర్ధకం చేయడమే లక్ష్యం. బియ్యం, ఇతర ఆహార ధాన్యాలలో ఫోర్టిఫైడ్ రైస్ కెన్నెల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారిస్తామని కేంద్రం ఇప్పటికే తెలిపింది. కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి విటమిన్లు, పోషకాలను కలిపి అనంతరం ఆ పిండిని కెన్నెల్స్‌గా మార్చేస్తారు. ఇలా తయారు చేసే పరిశ్రమలు దేశవ్యాప్తంగా పరిమితంగా ఉ?నాయి. ఆయా పరిశ్రమల నుంచి మిల్లర్లకు కేంద్రం ఈ ఫోర్టిఫైడ్ రైస్ కెన్నెల్స్ సరఫరా చేస్తుంది. ప్రతి క్వింటాలు బియ్యానికి 1 కిలో ఫోర్టిఫైడ్ రైస్ కెన్నెల్స్ కలిసేలా ఇప్పటికే ప్రత్యేక యంత్రాలు కూడా ఉన్నాయి. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ప్రజాపంపిణీ బియ్యం.. ఇలా దశలవారీగా అన్ని సంక్షేమ పథకాల ద్వారా బలవర్థక ఆహారం సరఫరా చేయాలని కేంద్రం పట్టుదలగా ఉంది. రాజస్థాన్, పంజాబ్ దేశ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.4,406కోట్లు కేటాయించారు. 2,208 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాకిస్థాన్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో సరిహద్దు గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతారు. హైవేతో అనుసంధానం చేయడం ద్వారా సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

# అమ్మవారే కాపాడాలని మొక్కుకున్నా..

(మొదటిపేజీ తరువాయి)

నదుల అనుసంధానం ఉంటుందని.. అమ్మ దయ వలన త్వరలో పూర్తి చేయాలని దుర్గమ్మను కోరినట్లు చెప్పారు. మూలా నక్షత్రం సందర్భంగా అమ్మవారి దర్శనానికి వచ్చిన ప్రతి భక్తులకు లడ్డు ప్రసాదం ఉచితంగా ఇస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. అమ్మవారి దర్శనానంతరం సీఎం మీడియాతో మాట్లాడుతూ.. అమ్మవారి జన్మనక్షత్రం అయిన ఈ రోజు అమ్మవారిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. దసరా ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు పెట్టడం ఆనవాయితీ అని చెప్పుకొచ్చారు. తిరుపతి తరవాత రెండో అతిపెద్ద దేవాలయం దుర్గగుడి అని తెలిపారు. దేవాలయాల్లో పవిత్రతను కాపాడుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈసారి ఉత్సవ కమిటీ కాకుండా సేవ కమిటీ వేశామన్నారు. ఉత్సవాల్లో భాగంగా నిన్నటి వరకు 5,85,651 భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారన్నారు. 67931 మంది భక్తులు ఈ రోజు మధ్యాహ్నం 3 గంటల వరకూ అమ్మవారిని దర్శించుకున్నారని తెలిపారు. దసరాకు దేవాదాయశాఖ తరుపున ఏర్పాట్లు బాగా చేశారన్నారు. ఈసారి దసరాలో సామాన్య భక్తులకు పెద్దపీట వేశామని తెలిపారు. బుధవారం దుర్గమ్మ ఆలయానికి చేరుకున్న సీఎంకు ఆలయ అర్చకులు, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ చిన్నరాజగోపురం వద్ద సీఎం చంద్రబాబు తలకు ఆలయ అర్చకులు పరివేష్టం చుట్టారు. ఆపై మేళతాళాల నడుమ ప్రభుత్వం తరపున దుర్గమ్మకు సతీసమేతంగా సీఎం పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం సరస్వతీ అలంకరణలో ఉన్న దుర్గమ్మను దర్శించుకున్నారు. అంతకుముందుకు ఘాట్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఇటీవల వర్షాలకు ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డు పరిసరాల్లో దెబ్బతిన్న ప్రాంతాలు, పునరుద్ధరణ తర్వాత ఫోటోలతో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫోటో ఎగ్జిబిషన్‌ను ముఖ్యమంత్రి తిలకించారు. సీఎం చంద్రబాబుతో పాటు దుర్గమ్మను మంత్రులు నారాలోకేష్, ఎంపీ కేశినేని చిన్ని, మంత్రులు కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే సుజన చౌదరి, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన, విజయవాడ నగర కమిషనర్ రాజశేఖర్ బాబు, ఆలయ ఈఓ కేఎస్ రామారావు, దేవాదాయ శాఖ అధికారులు దర్శించుకున్నారు.



# ఢిల్లీ ఎన్నికల్లో మాది ఒంటరి పోరు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 9 :** రానున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ నిర్ణయించినట్లు ఆ పార్టీ ప్రతినిధి ప్రియాంక కక్కర్ బుధవారం ప్రకటించారు. బీజేపీని ఒంటరిగా ఎదుర్కోగలిగే సామర్థ్యం ఆప్‌కు ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అతి విశ్వాసం వల్లే హర్యానాలో చుక్కెదురైందని పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను హర్యానా ఎన్నికల్లో కాంగ్రెస్ పట్టించుకోలేదని, వారికి అతివిశ్వాసం మితిమీరడంతోనే చివరకు ఓటమి చవిచూడాల్సి వచ్చిందని ఆరోపించింది. ఢిల్లీలో పదేళ్లుగా ఒక్క అసెంబ్లీ సీటు గెలవని కాంగ్రెస్‌కు ఇటీవల లోక్‌సభలో మూడు సీట్లు ఇచ్చా మని.. అయినప్పటికీ హర్యానా ఎన్నికల్లో మిత్రపక్షాలకు తోడుగా నిలవలేదని ఆప్ విమర్శించింది. హర్యానా ఎన్నికల్లో పొత్తు కోసం ఇండియా కూటమి చేసిన ప్రయత్నాలన్నింటినీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని మండిపడింది. హర్యానా ఎన్నికల ఫలితాలు ఇండియా కూటమిలో చీలికలు తెచ్చేలా కనిపి స్తోంది. హర్యానా ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకునేందుకు ఆప్ తీవ్ర ప్రయత్నం చేసింది.

# హర్యానా ఫలితాలను విశ్లేషిస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. ఈ అనూహ్య ఫలితాలను తాము విశ్లేషిస్తున్నామని తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గెలుపు మన రాజ్యాంగం సాధించిన విజయం. ప్రజాస్వామ్య ఆత్మ గౌరవానికి దక్కిన విజయం. ఇక హరియాణాలో అనూహ్య ఫలితాలపై మేం విశ్లేషణ చేప ట్టాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తాం. హరియాణాలో పార్టీ కోసం నిరంతరం పనిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థికన్యాయం, నిజం కోసం మా పోరాటం కొనసాగుతుంది. ప్రజల గళాన్ని మేం వినిపిస్తూనే ఉంటాం అని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు. హరియాణాలో వరుసగా మూడోసారి భాజపా విజయం సాధించింది. బుధవారం వెలువడిన ఫలితాల్లో 90 సీట్లకు గానూ 48 చోట్ల జయకేతనం ఎగురవేసింది. ఉదయం కౌంటింగ్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్నట్లు కనిపించింది. గంట తర్వాత క్రమంగా ఫలితాలు తారుమారవడం ప్రారంభించి చివరకు భాజపా విజయం సాధించింది. కాంగ్రెస్ 37 సీట్ల వద్దే ఆగిపోయింది. కొన్నిచోట్ల మెజారిటీలు అత్యల్పంగా నమోదవడంతో రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా స్వల్పంగానే ఉంది. దీంతో ఈ ఫలితాలపై కాంగ్రెస్ నేతలు అనుమానాలు వ్యక్తంచేశారు. ఈసీ పనితీరుతో పాటు ఈవీఎంల పైనా ఆరోపణలు చేశారు. మరోవైపు జమ్మూకశ్మీర్ లో ఇండియా కూటమి ఘన విజయం సాధించింది. ఆర్టికల్ 370 రద్దు, కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్‌సీ, కాంగ్రెస్ కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. కూటమిలోని ఎన్‌సీ 42, కాంగ్రెస్ 6, సీపీఎం 1 సీటును గెలుచుకున్నాయి

# నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం..!

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నారు. తాజాగా నిరుద్యోగుల సమస్యపైన చంద్రబాబు సర్కార్ ను ప్రశ్నించిన వైఎస్ షర్మిల నిరుద్యోగుల సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఎపిపిఎస్‌సిపై కూటమి సర్కారు నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని మండిపడ్డారు. ఒక రాజ్యాంగబద్ధ సంస్థకు నాలుగు నెలలుగా చైర్మన్ లేకపోవడం సిగ్గుచేటు అంటూ వైఎస్ షర్మిల టార్గెట్ చేశారు. దేశ చరిత్రలో ఇది తొలిసారి అని ఏపీపీఎస్సీకి నాలుగు నెలలుగా చైర్మన్ లేకపోవటం దారుణమని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. మీ ప్రక్షాళన రాజకీయాలకు నిరుద్యోగులను బలి చేస్తున్నారన్నారు. శ్వేతపత్రాల మీద పెట్టిన శ్రద్ధ..కమీషన్ బలోపేతంపై పెట్టలేదని మండిపడ్డారు. . చైర్మన్ నియామకం జరగక కొత్త నోటిఫికేషన్లు లేవన్నారు. నోటిఫికేషన్ లు విడుదలైన వాటికి పరీక్షల నిర్వహణ లేదని మండిపడ్డారు. వాయిదా వేసిన గ్రూప్ 1, గ్రూప్ 2, లాంటి పరీక్షలను మళ్ళీ ఎప్పుడు పెడతారో తెలియదని పేర్కొన్న వైఎస్ ఎపిపిఎస్‌సి పరిధిలో 21 పరీక్షలు పెండింగ్ పడ్డాయంటే ఈ ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుందన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగుల పక్షాన ముఖ్యమంత్రి చంద్రబాబును డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్న వైఎస్ షర్మిల తక్షణం ఎపిపిఎస్‌సి చైర్మన్‌ను నియమించాలన్నారు. అనంతరం వాయిదా వేసిన పరీక్షలను నిర్వహించాలని, త్వరిత గతిన పోస్టులను భర్తీ చెయ్యాలని అన్నారు. అంతేకాదు విడుదలైన నోటిఫికేషన్లకు షెడ్యూల్ ప్రకటన చేయించండని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉండి, కమీషన్ భర్తీ చేయాల్సిన ఒక లక్ష పోస్టులకు కొత్తగా అనుమతి ఇవ్వాలని కూడా వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఆందోళనలో ఉన్న నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చూడాలని వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

**అమరావతి,అక్టోబరు 9 (ఆంధ్రపత్రిక):** ఏపీ కేబినెట్ సమావేశం గురువారం ఉదయం జరుగనుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో ఉదయం 11 గంటలకు కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ భేటీలో వివిధ కీలక ప్రతిపాదనలపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించనుంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీ షెడ్యూల్ కు సంబంధించి స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపు ప్రతిపాదనపై కెబినెట్‌లో చర్చించే అవకాశం ఉంది. మరో వైపు.. చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. అలాగే.. 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనపై చర్చించనుంది కేబినెట్. అంతేకాకుండా.. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ విషయమై ప్రతిపాదన కేబినెట్ ముందుకు రానుంది. దేవాలయాల పాలక మండలిని 15 మంది నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. దేవాలయాల్లో చైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఉంది. 5 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్న 1200 పైచిలుకు దేవాలయాల్లో ఈ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తుంది. రాష్ట్ర శాసనసభ నిర్వహణ, ఆర్థిక సంవత్సరంలో మిగిలిన ఆరు నెలల కాలానికి బడ్జెట్ ప్రవేశ పెట్టే అంశంపై చర్చించే అవకాశం ఉంది. మల్లవల్లి పారిశ్రామిక పార్కులో భూ కేటాయింపుల విషయమై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అంతేకాకుండా.. ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకంపై కేబినెట్ చర్చించనుంది. సంక్రాంతి నుంచి పీ-4 విధానం అమలుపై మంత్రివర్గంలో చర్చ జరిగే ఛాన్స్ ఉంది.

# రతన్ టాటా కన్నుమూత

**ముంబయి,అక్టోబరు 9 :** దిగ్గజ వ్యాపారవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ చైర్మన్, టాటా సన్స్ మాజీ ఛైర్మన్ రతన్ టాటా కన్నుమూశారు. ముంబయిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం రాత్రి కన్నుమూశారు. రక్తపోటు అకస్మాత్తుగా పడిపోవడంతో సోమవారం నుంచి ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆయన ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఆయన చికిత్స పొందుతూ కన్నుమూశారు. రతన్ నావల్ టాటా (జననం 28 డిసెంబర్ 1937) ఒక భారతీయ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ మాజీ ఛైర్మన్ . అతను 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌కు ఛైర్మన్‌గా ఉన్నారు. అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక ఛైర్మన్‌గా ఉన్నారు. ప్రస్తుతం టాటా గ్రూప్స్ ఛారిటబుల్ ట్రస్ట్‌లకు నాయకత్వం వహిస్తున్నాడు. దేశంలో మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ భూషణ్, రెండవ త్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభూషణ్‌ను అందుకున్నారు. టాటా గ్రూప్ వెబ్‌సైట్ ప్రకారం, 2023-24లో, టాటా కంపెనీలు లేదా ఎంటర్‌ప్రైజెస్ కలిసి 165 బిలియన్ల (సుమారు రూ. 13.9 లక్షల కోట్లు) ఆదాయాన్ని ఆర్జించాయి. సమిష్టిగా 10 లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న జూడియో,జరా వంటి మరిన్ని ఉన్నాయి.

# భవిష్యత్ తరలా కోసం మనమంతా కష్టపడాలి..

(మొదటిపేజీ తరువాయి)

ఎంత తపన పడతారో నాకు తెలుసు. భూమి మీద కనీస బాధ్యత లేకుండా మనం జీవనం సాగిస్తున్నాం. భూమిని మనం సొంతం చేసుకోవడం కాదు.. భూమే ఏదొకనాటికి మనలను సొంతం చేసుకుంటుందని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆధ్వర్యంలో విజ యవాడలో వర్కుషాపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు నిపుణులు, మేధావులు, ఎన్జీవోల సూచనలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ వర్కుషాపు ద్వారా పరిశ్రమల ఏర్పాటు, పర్యావరణ పరిరక్షణ రెండు అంశాలపై వేసే అడుగులపై అందరికీ స్పష్టత వస్తుందన్నారు. ఈ పీసీబీ ఛైర్మన్‌కు నా ఆలోచన చెప్పిన వెంటనే.. ఈ వర్కుషాపును ఏర్పాటు చేశారు. అన్ని రంగాల నిపుణులు, ఎన్జీవోలను ఆహ్వానించడం అభినందనీయం. 974 కిలోమీటర్ల కోస్టల్ కారిడార్ ఉంది.. దానిని అభివృద్ధి చేయాలి. పర్యావరణ సమతుల్యత దెబ్బ తినకుండా.. పరిశ్రమల ఏర్పాటు కావాలి. భవిష్యత్ తరాల కోసం.. మనమంతా ఇప్పటి నుంచే ఆలోచన చేయాలి. జల, వాయి కాలుష్యాన్ని నియంత్రించడంలో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ వర్కుషాపుకు వచ్చిన నిపుణులు సలహాలతో సమాజానికి మరింత మేలు జరగాల నేది నా ఆకాంక్ష. మీ అనుభవం, మీ మేధస్సు ఈ రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడాలి. విపరీతంగా కాలుష్యం పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. కాలుష్య కోరల నుంచి సమాజాన్ని రక్షించడంలో మీరంతా పాత్రధారులు కావాలి. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అంటే.. పరిశ్రమల యాజమాన్యాలలో అపోహలు ఉన్నాయి. ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులు పెడతారనే అభద్రత పీసీబీపై ఉంది. దీంతో ఆ తర్వాత పాలకులు పరిశ్రమల ద్వారా వచ్చే కాలుష్యాన్ని పట్టించుకోవడం మానేశారు. ఇక నుంచి పరిశ్రమల ఏర్పాటు, కాలుష్యం నివారణ రెండు అంశాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాం. మీ అమూల్యమైన సలహాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని నా విజ్ఞప్తి అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో రిటైర్డ్ ఐఏఎస్ కృష్ణయ్య, ఐఏఎస్ జీ. అనంత రాము, వ్యర్థ పదార్థాల నిర్వహణలో పర్యావరణ సవాళ్లపై స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ జి. చంద్రుడు ఐఏఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ.. 'పరిశ్రమల అభివృద్ధితో పాటు, కాలుష్య నియంత్రణ కూడా అరికట్టేలా భాగస్వామ్యుల అభిప్రాయాలను తీసుకునేందుకు ఈ వర్కుషాపు. ప్రజల భాగస్వామ్యంతో సూచనలు, సలహాలతో ముందుకు సాగాలని భావిస్తున్నాం. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. భవిష్యత్‌లో పరిశ్రమల ఏర్పాటు చేస్తూనే కాలుష్యాన్ని ఎలా నివారించాలనే దానిపైనా ఆలోచన చేస్తున్నాం. స్వచ్ఛంధ సంస్థలు కూడా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నాయి. వారి సలహాలు కూడా తీసుకుని, కాలుష్య నియంత్రణకు కృషి చేసేలా ముందుకు సాగుతాం. ఈ వర్కుషాపులో తమ విలువైన సూచనలు చేసేందుకు నిపుణులు కూడా అనేక మంది వచ్చారు. జల కాలుష్యం, వాయి కాలుష్యం నివారించేందుకు పర్యావరణ చట్టం తీసుకు వచ్చింది. రాష్ట్ర విభజన తర్వాత పరిశ్రమలు ఎక్కువగా తెలంగాణాలోనే ఉండిపోయాయి. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే, ఆర్థిక ప్రగతి సాధించాలన్నా పరిశ్రమలు, అనుబంధ సంస్థలు అవసరం. కాలుష్య రహిత పరిశ్రమల ఏర్పాటుకు అందరూ కృషి చేయాలి. పరిశ్రమల ఏర్పాటు ఎంత ముఖ్యమో, ప్రజల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. అందరి అభిప్రాయాలు ఆలోచనలు పంచుకుని.. పరిశ్రమల ఏర్పాటుతో పాటు, కాలుష్య నివారణ లక్ష్యంగా పని చేయాలని కృష్ణయ్య వెల్లడించారు.



## చీమలపాడు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు



**ఎ.కొండూరు, అక్టోబర్ 9(ఆంధ్రపత్రిక):** చీమలపాడు గ్రామంలోని రామాలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారిని బుధవారం ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ఆలయనిర్వాహకులకు రూ.10,000 వేలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై వాహన దారులకు అవగాహన కల్పిస్తున్న సిఐ కె గిరిబాబు

**తిరువూరు, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** తిరువూరు పట్టణంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కె గిరిబాబు ఎస్ఐ కెవి జివి సత్యనారాయణ సిబ్బందితో కలిసి బుధవారం బోసు బొమ్మ సెంటర్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరణ. ట్రాఫిక్ నిబంధనలపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు ట్రిపుల్ రైడింగ్ మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకొని వాహనాలు సీజ్ చేసి కేసుల నమోదు చేస్తామని హెచ్చరించారు. కెపాసిటీకి మించి వాహనాల్లో ప్రయాణికులను ఎక్కించి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలు నడిపే డ్రైవర్లు లైసెన్స్ కలిగి ఉండాలని లేని వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు.

## మండల వీఆర్ఏల సంఘ అధ్యక్షులుగా ఖాదర్ భాషా



**బంగారుపాళ్యం,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులుగా ఎస్.ఖాదర్ భాషా, ప్రధాన కార్యదర్శిగా గోవిందస్వామిలు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. బుధవారం మండల తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో చిత్తూరు జిల్లా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు కోదండన్, జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మండల వీఆర్ఏల కమిటీ ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, కోశాధికారిగా జీవరత్నం, కార్యదర్శిగా నాగరాజులను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు ఖాదర్ భాషా మాట్లాడుతూ వీఆర్ఏల ప్రధాన సమస్యలు జీతాల పెంపుదల,ప్రమోషన్ల గురించి ప్రత్యేక పోరాటం చేయనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో మండలంలోని పంచాయతీల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## ఈనెల 10న ప్రత్యేక ఆధార్ క్యాంపు

**గూడూరు,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** తపాలా వారోత్సవాల్లో భాగంగా ఈనెల 10 వ తేదీన గూడూరు పోస్టల్ కార్యాలయం నందు ప్రత్యేక ఆధార్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు పోస్టల్ శాఖ సూపరింటెం డెంట్ జాఫర్ సాదిక్ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఆధార్ కార్డు లో మార్పులు , ఫోన్ నంబర్ లింక్ , నూతన ఆధార్ కార్డ్ నమోదుకు అవకాశం ఉన్నట్లు తెలిపారు. గూడూరు డివిజన్ లో నాలుగు కేంద్రాల్లో విందురు , చేజర్ల, పొదలకూరు , తడ పోస్టల్ కార్యాలయాల్లో ఈ సేవలు పొందవచ్చు అని తెలిపారు. వినియోగ దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## జె.వి.వి సేవలు అభినందనీయం



**గూడూరు,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందుగూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిరుపేద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని ఆసుపత్రి సూపర్ని డెంట్ డాక్టర్ షరీనా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ షరీనా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక గత పది సంవత్సరముల నుంచి మా ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు భోజనాలు పంపిణీ చేయడం అభినందనీయం అని , రాష్ట్రంలోనే ఎక్కడా లేదని అది ఒక్క గూడూరు జే.వి.వి కే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన గుర్రం విజయ బాబు నీ అభినందించారు. ఈ కార్యక్రమంలో జే.వి.వి. అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, పురుషోత్తమరావు, ప్రభా కర్, రాధయ్య, జగదీష్, సుబ్బారావు, ఆనంద్, మధుసూదన్, సుబ్రహ్మణ్యం, సుమన్ రెడ్డి, ప్రసాద్, పాలేటివిజయ్, సాయి పాల్గొన్నారు.

## ప్రణాళికల తోనే గ్రామ పంచాయతీల అభివృద్ధి

### - ఉప సర్పంచ్లు వార్డు మెంబర్లకు శిక్షణ




**గూడూరు,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** పక్కా ప్రణాళికలు తయారుచేయడం ద్వారానే గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవచ్చని గూడూరు ఈవో పి అర్ది మోహన్, డి.ఎల్.పి.వో వెంకట రమణ లు పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఉప సర్పంచ్ లకు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీల నిర్వహణ లో ఉప సర్పంచ్లు ,వార్డు మెంబర్లు, కార్యదర్శులు పరస్పర అవగాహనతో పనిచేస్తూ గ్రామాభివృద్ధి చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పంచాయతీల ఉపసర్పంచ్ లు, వార్డు మెంబర్లు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధితో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు





**ఎ.కొండూరు అక్టోబర్ 9( ఆంధ్రపత్రిక):** ఎ కొండూరు మండలంలోని కుమ్మరి కుంట తండాలో ఇటీవల కిడ్నీ వ్యాధితో మరణించిన గుగులోతు చిన్న కుటుంబాన్ని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు బుధవారం పరామర్శించి వారికి ప్రభుత్వం తరఫున రూ.10,000 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఎ కొండూరు తండాలో కిడ్నీ వ్యాధితో మరణించిన భూక్య ఆదినారాయణ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ వాసం మునయ్య, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. గోపిరాజు, భీమా నాయక్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పెయింటింగ్ పోటీలలో ప్రతిభ చూపిన కొమ్మారెడ్డి విద్యార్థిని




**బంటుమిల్లి ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** స్థానిక మండల పరిధిలోని కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని నంబూరి గీతికా ప్రియ, 09-10-2024న మచిలీపట్నంలోని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ భవనం లో మచిలీపట్నం ఆర్ట్స్ అకాడమీ వారిచే నిర్వహించబడిన జిల్లా స్థాయి పెయింటింగ్ పోటీలలో నలుగురు విద్యార్థులు ప్రథమ స్థానాన్ని సాధించగా అందులో నంబూరి గ్రీతిక ప్రియా ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని మచిలీపట్నం ఆర్ట్స్ అకాడమీ సెక్రటరీ బి. ఎస్. వి. రమేష్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా స్టార్ విద్యాసంస్థల మెయింటర్ పి. శ్రీరామ్, విజయానంద డిగ్రీ కాలేజ్ పెదన డైరెక్టర్ వి. విద్యాదర్ పాల్గొన్నారు. స్టార్ విద్యాసంస్థల మెయింటర్ పి. శ్రీరామ్ ప్రథమ స్థానం సాధించిన నంబూరి గీతికా ప్రియ కు సర్టిఫికెట్ మరియు మెడల్ ను ప్రధానం చేశారు. వీరితో పాటు కొమ్మారెడ్డి విద్యార్థులు, ముత్యాల సాయి శశాంక్ మరియు చెక్క రేణుకలకు కన్సోలేషన్ సర్టిఫికెట్ లను, బహుమతులను అందించడం జరిగింది. మొవ్వ జడ్పీ హైస్కూల్ ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ ఏ. సుబ్రహ్మణ్యం ఓట్ ఆఫ్ థాంక్స్ చెప్పారు. బహుమతులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మరియు సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీమతి కె. ఎస్. వి.జి.శోభ,స్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎన్. శ్రీనివాసరావు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పలువురు తల్లిదండ్రులు అభినందించారు.

## జిల్లా పరిషత్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తాం

### ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా



**గుంటూరు : అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** జిల్లా పరిషత్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా వెల్లడించారు సత్తెనపల్లిలో బుధవారం స్థల దాత కట్టమూరి నరసింహారావు జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ ప్రాంగణానికి శిలాఫలకాన్ని స్థానిక శాసనసభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ జిల్లాలో 2500 ఎకరాల జిల్లా పరిషత్తు భూములు ఉన్నాయని వాటిని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని తెలిపారు. గతంలో ఒక శాసనసభ్యుడు సత్తెనపల్లి లో ఉన్న స్థలాన్ని ఆక్రమించాలని చేసిన ప్రయత్నాన్ని తాను ఎదుర్కొన్నానని వెల్లడించారు ఎట్టి పరిస్థితుల్లోనూ జిల్లా పరిషత్ భూములు కాపాడుతామని చెప్పారు ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని తెలిపారు స్థానిక శాసనసభ్యుడు కన్న లక్ష్మీనారాయణ సహకారంతో భూముల పరిరక్షణతో పాటు అభివృద్ధి చేస్తామని తెలిపారు దివంగత మాజీ మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాద్ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మూడు కోట్ల ప్రభుత్వ నిధులతో గెస్ట్ హౌస్ లో నిర్మించారని తెలిపారు కాగా మరో 30 లక్షలు గెస్ట్ హౌస్ కు కేటాయించాలని శాసన సభ్యుడు కన్నా లక్ష్మీనారాయణ తెలుపగా త్వరగా ప్రతిపాదనలు తయారు చేయాలని జడ్పీ చైర్మన్ అధికారులను ఆదేశించారు కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఎలిమినేటి రామస్వామి డి ఈ శేఖర్ బాబు అధికారులు పాల్గొన్నారు.

## బోయకొండ అభివృద్ధి పై దృష్టి సారించాలి : మాజీ మంత్రి పెద్దిరెడ్డి



**చౌడేపల్లి,అక్టోబర్ 9(ఆంధ్రపత్రిక):** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయ అభివృద్ధిపై ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అన్నారు. బుధవారం బోయకొండ గంగమ్మ ఆలయంలో జరుగుతున్న దసరా మహోత్సవాల్లో భాగంగా సరస్వతీ దేవి అలంకారంలో ఉన్న అమ్మవారికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా విలేకరులతో ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో సుమారు రూ 500 కోట్లు ఖర్చు చేసి బోయకొండ గంగమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేశామన్నారు. ఇదే చిత్తూరు జిల్లాకు చెందిన ముఖ్యమంత్రి బోయకొండ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక వారికి సంబంధించిన చిన్న చిన్న నాయకులు అనేక తప్పులు చేస్తున్నారని ఆ తప్పులని సరిదిద్దుకొని అందులో బ్రతుకుతెరువుపై దృష్టి సాధించాలని ఆయన హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, మాజీ ఎంపీ రెడ్డప్ప, జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు పెద్దిరెడ్డి,దృశ్యకళలు అకాడమీ మాజీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు,బోయకొండ మాజీ చైర్మన్లు మిద్దింటి శంకరనారాయణ, నాగ రాజు రెడ్డి, జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు, బోయకొండ ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు పవన్ రాయల్, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, లడ్డు రమణ, మాజీ ఎంపీపీలు రుక్మిణమ్మ, రెడ్డి ప్రకాష్, కరణం వారిపల్లి గిరి, శ్రీరాములు, పుంగనూరు చౌడేపల్లి మండలాలకు చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుకు కృషి చేయాలి

### -పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రబాబు



**గూడూరు,అక్టోబర్ 9(ఆంధ్రపత్రిక):** గూడూరు పంచాయతీరాజ్ డివిజన్ కార్యాలయం నందు బదలి పై వెళ్లిన కార్యాలయ సిబ్బందికి , నూతనంగా బదిలీపై 13 మంది వివిధ హెూదాల్లో వచ్చిన వారిని ఆహ్వానిస్తూ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ . రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి పథకాల అమలుకు కృషి చేయాలని డివిజన్ ను జిల్లాలో మొదటి స్థానానికి తీసుకురావాలని కోరారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న పంచాయతీరాజ్ డిప్లమో ఇంజనీర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షు డు షేక్ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ గూడూరు పంచాయతీరాజ్ డివిజన్ పరిధిలో ఉత్తమ ఇంజనీర్లుగా జిల్లా స్థాయిలో అవార్డులు పొందిన ఇంజనీర్లు ఎక్కువమంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పట్టుదలతో కృషి చేసి గ్రామ ల అభివృద్ధికి ప్రభుత్వ పథకాల అమలులో కృషి చేయాలని కార్యాలయ సిబ్బంది కూడా అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్రబాబు, గూడూరు సబ్ డివిజన్ నందు నూతనంగా చేరిన డి ఈ ఈ,. శ్రీనివాసరావు నాయుడుపేట డి ఈ ఈ రమణయ్య మరియు డి ఈ లు కృష్ణ బాబు, రామచంద్రయ్య, లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్లు వెంకటేశ్వర్లు, ఇలియాస్ అహ్మద్, కిరణ్. కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

## బెంచీలు వితరణ

**గూడూరు,అక్టోబర్ 9(ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలోని ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో రెండు సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి దాతగా మల్లి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. వాకార్స్ సౌకర్యం కొరకు



బెంచీ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మామదూరు రాధయ్య , రాము , కుమార్ నాయుడు మెడనూరుసురేష్ రెడ్డి , శివకుమార్ రెడ్డి , పిల్లెల శ్రీను , రామకృష్ణ , ప్రభాకర్ , కృష్ణారెడ్డి , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సుధాకర్



**మైలవరం, అక్టోబర్ 9: (ఆంధ్ర పత్రిక):** సిపిఎం పార్టీ మైలవరం మండల కార్యదర్శిగా సిహెచ్ సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఎం పార్టీ మైలవరం 8 వమండల మహాసభ విశ్రాంత ఉద్యోగుల భవనంలో బుధవారం ఘనంగా జరిగింది. ముందుగా సీనియర్ పార్టీ నాయకులు వజ్రాల వెంకట రెడ్డి జెండాను ఆవిష్కరించారు. అనంతరం రావుల సుబ్బారావు, సిహెచ్ సుధాకర్ ల అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి డివి కృష్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్న వాడే నిజమైన కమ్యూనిస్టు అని, పేదల పక్షాన ఉంటూ పెత్తందారులపై పోరాటం చేసేది కమ్యూనిస్టులే అన్నారు. కులం, మతం ,ప్రాంతం ,భేదాలతో సంబంధం లేని మానవ సంబంధాలు బలపడేలా పనిచేయటమే సిపిఎం లక్ష్యమన్నారు. నేటి రాజకీయాల్లో అత్యంత భిన్నమైన పార్టీ సిపిఎం అన్నారు. కార్మిక కర్షక విద్యార్థి ఉద్యోగ ఉపాధ్యాయ అందరి పక్షాన మా పోరాటం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. మైలవరం మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా సిహెచ్ సుధాకర్, సభ్యులుగా వజ్రాల వెంకటరెడ్డి, రావూరి రమేష్, సంధి పాము ఇస్సాక్, రావుల సుబ్బారావు, గురజాల రామారావు, లనుఈ మహాసభ ఎన్నుకుంది. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ఆంజనేయులు, ఎన్ సి హెచ్ శ్రీనివాస్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాపా దేవేంద్రనాథ్, సిహెచ్ సుబ్బారెడ్డి, జెట్టి వెంకటేశ్వరరావు, లంక వెంకటేశ్వరరావు, వజ్రాల ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దతుమ్మిడి శివాలయంలో సరస్వతీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



**బంటుమిల్లి ,అక్టోబర్ 9: (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత అగస్తేశ్వర స్వామి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా ఏడవ రోజు సరస్వతీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీమతి మట్ట విజయలక్ష్మి ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మట్ట బసవ నాగార్జున (నాగబాబు) ఆధ్వర్యంలో బుధవారం నాడు 200 మంది పిల్లలతో సరస్వతి పూజ కార్యక్రమం నిర్వహించి పిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకుడు దాసరి సత్యనారాయణ



**గూడూరు,అక్టోబర్ 9: (ఆంధ్రపత్రిక):** దేవిశరన్నవరాత్రుల మహోత్సవములు భాగంగా అమ్మవారి మూలా నక్షత్రం సందర్భంగా గూడూరు మండలం గూడూరు గ్రామం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం దగ్గర ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు దాసరి సత్యనారాయణ.

## సరస్వతి దేవి అలంకరణతో వజ్రాలపురం బోయకొండ గంగమ్మ.



**బంగారుపాళ్యం, అక్టోబర్ 9(ఆంధ్రపత్రిక):** చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం వజ్రాల పురం బోయకొండ గంగమ్మ దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం 7వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకరణతో భక్తులకు దర్శన మిచ్చారు.ఈ కార్యక్ర మానికి ఉదయదారులుగా తగ్గువారిపల్లికి చెందిన వరలక్ష్మి (మోక్షగుండం ) శ్రీనివాస శర్మ (డ్రైవర్ స్వామి) వ్యవహరించారు.అమ్మవారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు. ఈకార్యక్ర మం లో ఆలయ కమిటీ సభ్యులు బుస్సా నాగరాజు గౌడ్, రాజేంద్ర నాయుడు, శివలింగయ్య, రామ్మూర్తి నాయుడు, సుబ్బానాయుడు, వేణు గోపాల్ నాయుడు, శంకరయ్య, తులసి, మురళి ఆలయ మేనేజర్ మొగిలప్ప తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ లో కన్సల్టెన్సీ సేవలు పై ప్రాంతీయ సమావేశం




**గూడూరు,అక్టోబర్ 9(ఆంధ్రపత్రిక):** గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో కన్సల్టెన్సీ సేవలు పై ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సదస్సు లో వివిధ కళాశాల నుంచి 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రవి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల తో నిర్మాణా రంగం లో యన్ .ఇ. సి. జి కి వున్న నమూనాలను పరీక్షించే సామర్థ్యం నమూనాలను పరీక్షించే పరికరాలు. సర్వేయింగ్ అంచనా మరియు ధృవీకరణ జారీ చేయడం లు గురించి తెలిపారు. అనంతరం కొత్త సాంకేతికత గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వివిధ కంపెనీ ల ప్రతినిధులు పి. దశరధ రామ్ , .సూర్యప్రకాష్ రెడ్డి, ఎస్ కె. నాగూర్ బాషా, , పి. వి మనోజ్ కుమార్ , కలశాల ఏవో కొండా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ వ్యవస్థను పునరుద్ధరణ (రివైవల్) చేయాలి

## గ్రామపంచాయతీల్లో నూరు శాతం పన్నుల వసూళ్లు చేయాలి: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ





**మచిలీపట్నం, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** పంచాయతీ రాజ్ వ్యవస్థను పునరుద్ధరణ ( రివైవల్) చేసే దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు.జిల్లాలోని ఎం పీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు స్థానిక జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల ంలో బుధవారం పి ఆర్ ఆన్ విజిబుల్ ఎసెట్స్ అంశంపై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ ఈ వర్క్ షాప్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రామపంచాయతీల్లో చేపట్టవలసిన పనులు, పన్నుల వసూళ్లు తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మనదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిందన్నారు. మండల పరిషత్, గ్రామపంచాయతీలు స్థానిక సంస్థలు మాత్రమే కాదు, ప్రత్యేకమైన ప్రభుత్వాలు, స్థానిక వనరులు వాడుకుంటూ, స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని అన్నారు. గత ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా నిర్వహి ంచిన గ్రామ సభలలో గ్రామానికి ఏ ఏ అవసరాలు ఉన్నాయి జాబితా రూపొందించారని,

పి ఆర్ ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలలో గుర్తించిన పనులను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా చేపట్టాలన్నారు. అభివృద్ధి చేసిన పనులు ప్రజలకు స్పష్ట ంగా కనిపించే విధంగా ఉండాలన్నారు. పంచాయతీలకు ఉన్న ఆదాయంలో ఆస్తి పన్ను ప్రధాన మైనది, ఉన్న వనరులను బలోపేతం చేయాలని, ఏ ప్రాపర్టీ అసెస్మెంట్ చేయకుండా ఉండకూడదన్నారు. పన్నుల వసూళ్లు కరెక్ట్ గా చేస్తే ఆదాయం పెరుగుతుందన్నారు. నూరు శాతం పన్నుల వసూలు మన బాధ్యత అన్నారు. టాప్ డిఫాల్టర్స్ జాబితా తయారు చేసుకుని, అత్యధిక బకాయిలు ఉన్న వారి నుండి పన్నుల వసూళ్లకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. అనవసరంగా బకాయిలు ఉంటే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పన్నుల అసెస్మెంట్ పై రాండమ్ చెక్ ఉంటుందన్నారు. మున్సిపాలిటీలలో కంప్యూటర్ ఆటోమేటిక్గా పెనాల్టీ విధింపు వ్యవస్థ ఉంటుందని, అందువల్ల స్వచ్ఛందంగా వచ్చి పన్నులు కడతారని అన్నారు. గ్రామాల్లో కూడా ఈ విధానం అమలులోకి తేవాలని ప్రభుత్వం అనుకుంటున్నదని అన్నారు.

నూరు శాతం పన్ను వసూలు అయితేనే గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి వీలవుతు ందన్నారు.పంచాయతీల్లో నిర్వహణ ఖర్చులు, సిబ్బంది జీతాలు తదితరాలు పోగా, మిగతా డబ్బుతో కొత్త పనులు చేపట్టడానికి విజిబుల్ ఎసెట్స్ ప్రతిపాదించాలని ప్రభుత్వం నిర్దేశించింద న్నారు.ఈనెల 14 నుండి 21వ తేదీ వరకు నిర్వహించి పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు విజయవంతం చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద పరిపాలన ఆమోదం పొందిన పనులకు భూమి పూజ ద్వారా గ్రౌండ్ చేయడం ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం అమలుకు మొబైల్ యాప్ కూడా ప్రభుత్వం ఇస్తున్నదని, ఫోటోలు అప్లోడ్ చేయవలసి ఉంటుందన్నారు. చేపట్టిన పనులు నాణ్యత పాటించాలని, తూతూ మంత్రంగా చేస్తే సహించమని అన్నారు. జిల్లాలో ఎక్కువగా సిసి రోడ్ల పనులు ఉన్నాయని, సిసి రోడ్లు ఎక్కువ కాలం మన్నాలంటే క్యూరింగ్ కరెక్ట్ గా చేయాలని, ఎన్ని రోజులు క్యూరింగ్ చేశారో ఆ రోడ్డు లో ప్రజల సంతకాలు తీసుకోవాలని, ఎన్ని రోజులు క్యూరింగ్ చేసారో స్వయంగా తనిఖీ చేసి ఆరా తీస్తామని అన్నారు.

స్వచ్ఛత ఈ సేవ లో భాగంగా సఫాయి మిత్రల కు వైద్య పరీక్షలు నిర్వహించామని ప్రతి శానిటేషన్ వర్కర్ మెడికల్ రిపోర్టు పంచాయతీ సెక్రెటరీ వద్ద డిఎల్పిఓల వద్ద ఉండాలని, మెడికల్ టెస్ట్ లు చేసిన వారిని డాక్టర్ కి చూపించాలని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం లో వచ్చిన అర్జీలు గడువు దాటే వరకు వేచి ఉండి, హడావుడిగా ఏదో ఒకటి ఎండార్స్మెంట్ ఇచ్చేసి క్లోజ్ చేయవద్దని, ఏ రోజు వచ్చిన అర్జీ ఆరోజే చూసుకుంటే సమస్య ఉండదని, రీ ఓపెన్ కు తావు ఇవ్వరాదని, అర్జీదారులతో ఫోన్లో మాట్లాడాలని, వారి సమస్యలపై అధికారులు స్పందిస్తున్నారనే మెసేజ్ వెళ్లాలని అన్నారు.ప్రతి గ్రామపంచాయతీ నుండి 3 శాతం స్పోర్ట్స్ సెస్ డిపాజిట్ చేయవలసి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో డిపిఓ జే అరుణ, జడ్పిసిఈఓ కే కన్నమ నాయుడు, ఎంపీడీవోలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైయస్సార్ జిల్లాను వైయస్సార్ కడప జిల్లాగా మార్చండి

## - జన చైతన్య వేదిక



**గుంటూరు,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** వేలాది సంవత్సరాల చారి త్రక నేపథ్యం గల, తిరుమలకు ముఖ ద్వారంగా భావిస్తున్న కడప జిల్లా పేరు ను మార్చి వైయస్సార్ జిల్లాగా గత ప్రభుత్వం 2010 లో ప్రకటించి అమలు చేయడం చారిత్రక తప్పి దంగా జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ భావిస్తుందని నేటి ప్రభుత్వం వైయస్సార్ జిల్లానూ, వైయ స్సార్ కడప జిల్లాగా మార్చాలని జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం జరిగిన మంత్రి వర్గ సమావేశంలో భావోద్వేగాల మధ్య ఎలాంటి చర్చ జరగకుండా చారిత్రిక, సాంస్కృ తిక నేపథ్యం గల కడప పేరును సంపూర్ణంగా తొలగించి వైయ స్సార్ జిల్లాగా ప్రకటించడం ద్వారా తెలుగు ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయి. నెల్లూరు జిల్లాను శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాగా, కోనసీమ జిల్లాకు డా.బిఆర్ అంబేద్కర్ కోనసీ మ జిల్లాగా పేర్కొన్న విధంగా వైయస్సార్ జిల్లాను వైయస్సార్ కడప జిల్లాగా పేర్కొన్నాలని జనచైతన్య వేదిక భావిస్తున్నట్లు తెలిపారు. గతము నుండి కొనసాగుతున్న చారిత్రిక ప్రదేశాలు, కట్టడాలు, ప్రాజె క్టుల పేర్లను ఎలాంటి పరిస్థితులలోనూ మార్చరాదని నూతనంగా నిర్మించే కట్టడాలు, ప్రాజెక్టులకు, పథకాలకు జీవించి ఉన్న వారి పేర్లను పెట్టరాదని రాజకీయ, సామాజిక, సాం స్కృతిక రంగాలలో పేరు ప్రతిష్టలు గడించి ప్రజాసేవలో అమరులైన మహనీయుల పేర్లను పెట్టాలని జనచైతన్య వేదిక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుంది. గతంలో వెలుగొండ ప్రాజెక్టుకు పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు గాను, పులిచింతల ప్రాజెక్టుకు కె.ఎల్. రావు పులిచింతల ప్రాజెక్టు గాను, మధ్యా హ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా, తెలంగాణలో మహిళా యూని వర్సిటీకి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ గా ప్రకటించిన విధంగా భవిష్యత్తులో నూతన పథకా లకు, ప్రాజెక్టులకు అమరులైన మహనీయుల పేర్లను పెట్టాలని జన చైతన్య వేదిక విజ్ఞప్తి చేస్తుంది. తద్వారా భవిష్యత్తులో ప్రజానీకం మహనీయుల త్యాగాలను గుర్తుంచుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.

# రైతులు పంట రుణాలు రెండు సంవత్సరాలు రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం

## కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** కృష్ణా జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, సంభవించిన వరదలకు పంటలు దెబ్బతిన్న రైతులు వారు తీసుకున్న పంట రుణాలు రెండు సంవత్సరాల వరకు రీ షెడ్యూల్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు తీసుకున్న పంట రుణాలు తిరిగి చెల్లింపు మారిటోరియం (తాత్కాలిక నిషేధం)తో కలిపి రెండు సంవత్స రాల వరకు పొడిగింపు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. ఈ విధంగా చేసుకుంటే రైతుల నుండి అదనంగా ఎలాంటి జరిమానా వడ్డీ వసూలు చేయడం జరగదన్నారు.ఈ సౌకర్యం వర్తించాలంటే సంబంధిత పంట రుణము చెల్లించే గడువు దాటిపోయి ఉండకూడదన్నారు. జిల్లాలో పంట రుణాలు తీసుకున్న రైతులు వారికి సంబంధించిన బ్యాంకులను సంప్రదించి వారి పంట రుణాలను రీ షెడ్యూల్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.అలాగే బ్యాంకర్లు కూడా వారిని సంప్రదించిన రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలిగించకుండా అన్ని విధాల సహకారం అందించి వారి పంట రుణాలు రీ షెడ్యూల్ అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.

# బందరు మండలంలో ముమ్మరంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

## పాల్గొన్న బందరు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ సోడిశెట్టి బాలాజీ రావు.

**మచిలీపట్నం అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** బందరు మండలంలో గత పది రోజుల నుండి గ్రా మ గ్రామాన సభ్యత్వ నమోదు కార్యక్రమం బిజె పి బందరు నియోజకవర్గ ఇన్చార్జ్ సోడిశెట్టి బా లాజీ రావు ఆధ్వర్యంలో నిర్విరామంగా కొన సాగుతోంది. బాలాజీరావుకి, బిజెపి నాయ కులకి, కార్యకర్తలకు గ్రామ ప్రముఖులు మహా లక్ష్మణుడు, నాగరాజు, శివ,రాము, నరేంద్ర తదితరులు స్వాగతం పలికి లక్ష్మీ నరసింహ దేవాలయం, దర్గా దర్శనానం తరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి అందరితో ఆప్యాయంగా మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. బందరు నియో జకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బాలాజీ రావు మాట్లాడుతూ ప్రతి పది సంవత్సరాలుగా ప్రధాని



నరేంద్ర మోడీ గ్రామ అభివృద్ధి కోసం రైతులు చేతి వృత్తుల వారు మహిళలకు అందరికి అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా సమాజంలో ఉన్నత స్థితికి తీసుకు వెళ్లేందుకు ఎంతో కృషి చేస్తు న్నారన్నారు.గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చిన్నపిల్లలకు అంగన్వాడీ ద్వారా బలవర్ధక పోషకాహారం అందిం చడం, మహిళలకు చేతి వృత్తులకు ఆర్థిక సహాయం అందజేయడం, రైతులకు వ్యవసాయ పనుల కోసం 6 వేల రూపాయలు అందించ డం, పంచాయతీ పరిధిలో సిమెంటు రోడ్లు, ఎల్ఈడి లైట్లు, ప్రతి ఇంటికి ఉచితంగా మంచినీటి పంపు కనెక్షన్, అనేక అభివృద్ధి కార్యక్రమాలు మోడీ చేస్తు న్నారని ప్రజలంతా వారికి అండగా నిలవాలని కోరారు. బిజెపి నమోదుకు సమిష్టిగా ముందుకు వచ్చి సహకరించినందుకు ఎంతో సంతోషంగా ఉందని సోడిశెట్టి బాలాజీ రావు ధన్యవాదాలు తెలియజేశారు.సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రూరల్ అధ్యక్షులు కెవి రామారావు, సూరి శెట్టి హరికృష్ణ , జె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్తేశ్వరం గ్రామంలో పొలం పిలుస్తుంది

## ఏవో కుమారి



**బల్లికురవ, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** ఈరోజు చెన్నుపల్లి, ముక్తేశ్వరం గ్రామాలలో పొలంపిలు స్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా వరి పొలాలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. వరిలో మేలైన యజమాన్య పద్ధతులు పాటించ డం ద్వారా అధిక దిగు బడులు సాధించవచ్చని తెలి పారు.పచ్చిరొట్ట ఎరువుల వాడకం,విత్తన శుద్ధి, నారుమడి యాజమాన్యం, సమగ్ర పోషకాల యాజ మాన్యం, సమగ్ర సస్య రక్షణ విధానాలను పాటిం చడం ద్వారా అధిక దిగుబ డులు పొందవచ్చు అన్నారు. నత్రజని ఎరువు అధికం గా వాడటం వలన మొవ్వుపురుగు , ఆకు చుట్టు పురుగు, ఉల్లికోడు, సుడిదోమ మరియు పాముపొడ తెగులు,అగ్గితేగులు వ్యాప్తి ఎక్కువై దిగుబడులు తగ్గుతాయని సూచిం చారు.భూసార పరీక్షల ఫలితాలను బట్టి మరియు నేలను బట్టి ఎరువుల వాడకం చేపట్టాలన్నారు. వరినారును నారుమడి నుండి పీకడానికి వారం రోజుల ముందు కార్బొఫ్యూరాన్ 3జి గుళికలు సెంటు నారుమడికి 160 గ్రాములు వేసినట్లయితే నాట్లు వేసిన నెల రోజులవరకు మొవ్వు, ఆకుచుట్టు పురుగు, ఉల్లికోడు రావని తెలిపారు. నెల రోజుల వయస్సులో ఒకసారి 5% వేపగింజల కషాయం పిచికారీ చెస్తే పురుగులను సమర్ధవంతంగా నివారించుకోవచ్చని తెలిపారు. గట్లు మీద గడ్డి, పిచ్చి మొక్కలు లేకుండా చేసుకోవడం ద్వారా పాముపొడ తెగులు,రాకుండా చూసుకోవచ్చన్నారు. ప్రకృతి సేద్య సిబ్బంది రసానిక ఎరువులు బదులు ఆవు పేడ, మూత్రం తో తయారు చేసిన ద్రవ, ఘన జీవమృతాలు వాడడం వలన నేల ఆరోగ్యంగా ఉండి చీడ పీడలు తగ్గుతాయని చెప్పారు. పురుగుల నివారిం చుకోవడానికి కషాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పశువుల కొరకు షెడ్లు నిర్మించుకొంటే సబ్సిడీ ఉందని తెలిపారు. టీఎంఆర్ దాణా కూడా అందుబాటులో ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సిబ్బంది సురేష్, విఏఏ శ్రీనివాస్, ప్రకృతి సేద్య సిబ్బంది పాల్గొన్నారు

# శిక్షణా సంస్థలు దరఖాస్తు చేసుకోవాలి

**బాపట్ల, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** సాంఘిక గిరిజన సంక్షేమ శాఖలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఉచిత డీఎస్సీ శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించడం జరిగిందని బాపట్ల జిల్లా సాంఘిక సంక్షేమ సాధికార అధికారి రాజ దెబోరా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఈ శిక్షణ ఎంపిక చేయబడిన సంస్థ నందు , సాంఘిక సంక్షేమ గిరిజన శాఖలు నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్స్ నందు నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. ఎం ప్యానెల్ మెంటు కోసం దరఖాస్తు చేసుకునే శిక్షణ సంస్థలు కనీసం గత రెండు డీఎస్సీ రిక్రూట్ మెంట్లకు కోచింగ్ ఇచ్చి ఉండాలి అన్నారు. గత డీఎస్సీ రిక్రూట్మెంట్లో కనీసం వందమంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలను పొంది ఉండాలని చెప్పారు. మూడు సంవత్సరాలు సరాసరి టర్నోవర్ కనీసం 40 లక్షల రూపాయలు ఉండాలని తెలిపారు. డీఎస్సీ శిక్షణ సంస్థలను ఎం ప్యానెల్ చేయుటకు కావలసిన వివరాలతో కూడిన ఎక్స్ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ డాక్యుమెంట్ నెంబర్ ను ఏపీ ఈ ప్రొక్యూర్మెంట్ పోర్టల్ https// tender e. procurement.gov.in నందు అప్లోడ్ చేయడం జరిగిందని తెలపాలి. ఇతర వివరాల కోసం ఈ ఓ ఐ డాక్యుమెంట్ను ఏపీ ఈ ప్రొక్యూర్నం మెంట్ లో 07.10.24 నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు

# గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరం



**తెనాలి అక్టోబర్ 9(ఆంధ్రపత్రిక):**స్కానింగ్ కేంద్రాల్లో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని లింగ నిర్ధారణ అడిగిన వారు ప్రోత్సహించిన వారు ఇరువురు శిక్షార్హులేనని, నేరం రుజువైతే పదివేల రూపాయల జరిమానా, జైలు శిక్ష పడుతుందని డివై డి ఎం అండ్ హెచ్ ఓ అన్నపూర్ణ అన్నారు,స్థానిక కొత్తపేట డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డివిజన్ స్థాయి పీసీపీ ఎం డి టి సలహా సంఘ సమావేశం బుధవారం నిర్వహించారు ఈ సంధర్బంగా అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రతి స్కానింగ్ సెంటర్ వద్ద నిబంధన బోర్డు తప్పనిసరిగా ప్రదర్శించాలని అన్నారు. నూతనంగా ప్రారంభించే ఆసుపత్రులు స్కానిం గ్ సెంటర్ వాళ్ళు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు డాక్టర్ వినీల,డాక్టర్ హరిణి, డాక్టర్ సురేష్, సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీల్ కుమార్,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యురాలు భానుమతి, పి వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొని తమ సూచనలు సలహాలు తెలిపారు.

# కురిచేడు -2 మరియు బోధనంపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం





**కురిచేడు, అక్టోబర్ 9(ఆంధ్రపత్రిక):** బోధనంపాడు రైతు సేవా కేంద్రం పరిధిలోని బోధనంపాడు మరియు కురిచేడు 2 రైతు సేవా కేంద్రం (పేరం బోట్లవారి పాలెం )గ్రామాల యందు పొలం పిలుస్తోంది కార్యక్ర మం ను మండల వ్యవసాయాధికారి, కురిచేడు మధు బాబు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ముందుగా రైతులు పొలాలు పరిశీలించి,తదుపరి గ్రామ సభ ను నిర్వహించి రైతుల పంటలలో పరిశీలించిన పురుగులు, మరియు తెగుళ్ల నివారణకు సంబందించిన సమాచారం ను రైతులకు తెలియచేయడం జరిగింది.మండల వ్యవసా యధికారి,కురిచేడు మధు బాబుమాట్లాడుతూ కంది, పొగాకు, ప్రత్తి పంటలలో ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు తెలియచేయడం జరిగింది.

బిందు సేద్యం (డ్రిప్ )మరియు తుంపర సేద్యం (స్ప్రింక్లర్స్) ప్రభుత్వ రాయితీలను APMIP అధికారి MIAO వెంకటేశ్వర్లు తెలియచేయడం జరిగింది.అలాగే ఉద్యాన శాఖ ల ద్వారా అమలు అవుతున్న పథకాలు మరియు వాటి వివ రాలు గురించి మరియు ప్రస్తుతం మిరప మరియు కూరగాయలు పంట లలో గమనించిన పురుగులు మరియు తెగుళ్ల నివారణ పద్ధతులును HEO ధన లక్ష్మి రైతులకు తెలియచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్లికార్జున నాయక్ (VAA, కురిచేడు 2) మరియు అను రాధా (VAA, బోధనంపాడు), ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ముగ్గురమ్మల మూలపుటమ్మగా బంటుమిల్లి కనక దుర్గమ్మ

## త్రిశక్తి పీఠం ఏర్పాటు జరగటం హర్షణీయం: ఎస్.ఎస్.ఆర్. ఆంజనేయులు....







**బంటుమిల్లి ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** 35 ఏళ్ళ వార్షికోత్సవం సందర్భంగా బంటుమిల్లి కనదుర్గ దేవాలయం ఇక " త్రిశక్తి పీఠం" అని పిలవాలని ఆలయ ధర్మకర్త గరికిపాటి కూనారావు పిలుపునిచ్చారు. ఈ సంవత్సరము మార్చి నెలలో శ్రీ మహాలక్ష్మీ దేవి విగ్రహాన్ని తమ్మన శ్రీనివాస రావు, మహా సరస్వతీ దేవి విగ్రహాన్ని అమ్మవారి సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు శ్రీమతి జాన కీ లక్ష్మి దంపతులు ప్రతిష్టించారు. త్రిశక్తి పీఠం లో ముగ్గురు దేవతలు కొలువై వున్నా రని ధర్మకర్త గరికిపాటి కూనారావు పేర్కొ న్నారు. ఇకపై ముగ్గురు దేవతలకు పూజలు నిర్వహిస్తామని చెప్పారు.

కనక దుర్గమ్మ సేవకులు ఎస్.ఎస్ ఆర్.ఆంజనేయులు మాట్లాడుతూ మా వంశ స్తులు దేశ విదేశాల లో ఉన్నా బంటుమిల్లి కనక దుర్గ మ్మను మరువరని అమ్మ మాకు కులదైవంగా విరాజిల్లుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు, అర్చకులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# వ్యవసాయ డ్రోన్ల వినియోగంపై అవగాహన




**నూజివీడు,అక్టోబరు, 9: (ఆంధ్రపత్రిక ):** డా. వై. యస్. ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలంమం. మామిడి పరిశోధన స్థానం, నూజి వీడు మరియు కృషి విజ్ఞాన కేంద్రం, వెంకటరామన్నగూడెం, వారు సంయుక్తంగా వ్యవసాయ డ్రోన్లను వినియోగించి ఉద్యాన పంటలలో వివిధ రకాల రసాయనాలు మరియు పోషకాల పిచికాలపై నూజివీడు మరియు విస్సన్నపేట మండలాల్లో బుధ వారం రైతులకు అవగాహన కల్పించటం జరిగిందని నూజివీడు మామిడి పరిశోధనాస్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. బి. కనకమహాలక్ష్మి తెలిపారు. ఇందులో భాగంగా 23 ఎకరాలలో మామిడి, అరటి మరియు గుమ్మడి పంటలలో పోషకాలు, పురుగు మరియు తెగుళ్ళ మందులు పిచికారి చేసి క్షేత్రస్థాయిలో రైతులకు ప్రదర్శనలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ వ్యవసాయ డ్రోన్ సాంకేతిక ద్వారా వాడే పురుగు మందులతో పాటు, సమయం, ఖర్చులను తగ్గించుకోవచ్చు అని, సాధారణంగా ఒక ఎకరానికి 200 లీటర్లు అవసరం అయ్యే నీటిని ఈ వ్యవసాయ డ్రోన్ ద్వారా కేవలం 10 లీటర్ల నీటితో ఒక ఎకరానికి పిచికారి చేయవచ్చని, సిఫార్సు చేసిన పురుగు మందుల మోతాదులో 75 శాతం మాత్రమే వినియోగించి పురుగు మందును మోతాదును తగ్గించుకోవచ్చని, వ్యవసాయ డ్రోన్లను వినియోగించి కేవలం 10-15 నిమిషాలలో ఒక ఎకరం పిచికారి చేయవచ్చుని అదే విధంగా రసాయనాల ప్రభావం పిచికారి చేసే వారిపై పడదని మరియు వ్యవసాయ డ్రోన్ సాంకేతికతపై క్షుణ్ణంగా పరిశోధనలు జరుపుతున్నారని ఆమె తెలిపారు. ఈ ప్రదర్శనలలో కీటక శాస్త్రవేత్త జి. శాలిరాజు, మృతిక శాస్త్రవేత్త డా. యం. రాఘవేంద్రరెడ్డి, నూజివీడు, మరియు విసన్నపేట ఉధ్యాన అధికారులు నరేంద్ర, హేమా మరియు క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# నూజివీడుని జిల్లా కేంద్రం చెయ్యాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము

## మరీదు శివరామకృష్ణ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరియు నూజివీడు సాధన సమితి(జేఏసీ) అధ్యక్షుడు



**నూజివీడు,అక్టోబరు, 9: (ఆంధ్రపత్రిక ):**నూజివీడు ని జిల్లా కేంద్రం చెయ్యాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామనీ ఉమ్మడి కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరియు నూజివీడు సాధన సమితి (జేఏసీ) అధ్యక్షుడు మరీదు శివరామకృష్ణ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకట నలో తెలిపారు.నూజివీడు ను జిల్లా కేం ద్రంగా చెయ్యడానికి ప్రభుత్వం ప్రతి పాదనలు సిద్ధం చేస్తున్నారు అనే వార్త యేవత్ నూజివీడు నియోజకవర్గ ప్రజలు ఆనందం వ్యక్తం చేయటం తో పాటు గతంలో ఇక్కడ ప్రజలు చేసిన పోరాటం పై ఇప్పటి గౌరవ ముఖ్యమంత్రి చంద్ర బాబు కూడా ఎన్నికల ప్రచార సభలో నూజివీడు వచ్చినప్పుడు ఎన్టీఆర్ జిల్లాలో కలుపుతాము అని హామీ ఇచ్చిన నేపద్య ంలో మరియు ఇంతటి గొప్ప చిరకాల వాంఛ నెరవేరడం లో గౌరవ మంత్రి ,ఎమ్మెల్యే కొలుసు.పార్థసారధి కి నూజి వీడు సాధన సమితి మరియు జనసేన పార్టీ తరుపున మరియు నియోజకవర్గ ప్రజలు తరుపున ధన్యవాదాలు తెలియ చేస్తున్నామనీ అన్నారు. అవాడు నూజి వీడు నియోజకవర్గం ఎన్టీఆర్ జిల్లాల్లోనే ఉంచాలి లేదా నూజివీడు ప్రత్యేక జిల్లా ఇవ్వాలని అలుపెరగని పోరాటం చేస్తు ంటే వైఎస్ఆర్సీపీ ఎంఎల్ఏ ,నాయకులు ఏగతాళి చేశారనీ, విమర్శించారనీ, అవ మానించారనీ,హేళనగా మాట్లాడరని గుర్తు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నూజివీడు వచ్చిన సందర్భంలో నూజి వీడు నియోజకవర్గం జిల్లాలో కలుపుతా ము హామీ ఇస్తే కేరింతలు కొట్టారు. ఇప్పుడు ఏకంగా నూజివీడు జిల్లా చేస్తా మని ప్రతిపాదన పెడితే నూజివీడు ప్రజ ల ఆనందానికి అవధులు లేవు అని అన్నారు.కానీ ఈ హామీలు , ప్రతిపా దన లు రావడం వెనుక నూజివీడు సాధన సమితి (జేఏసీ ) అందర్నీ కలుపుకొని చేసిన పోరాటాలు ఉన్నాయన్న విషయం నూజివీడు ప్రజలందరికీ తెలుసు అని అన్నారు . ఒక పక్కన కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో కూడా మాస్కు లు పెట్టుకుని నూజివీడు ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పై రౌండ్ టేబుల్ సమావేశలు, సదస్సులు పెట్టి జేఏసీ ఏర్పాటు చేసి, నియోజ వర్గంలో 78 గ్రామాల్లో జీబు యాత్ర నూజివీడు టౌన్ 32 వార్డుల్లో పాద యాత్ర పెట్టి లక్ష కరపత్రాలు, 25 వేల సంతకాలు, నూజివీడు ప్రాంతానికి జరుగుతున్న అన్యాయం పై కళాకారుల పాటలు ద్వారా ,ప్రజా బ్యాలెట్ నిర్వహణ, నిరాహార దీక్షలు ,ధర్నాలు, విజయవాడ ధర్నా చౌక్ లో ధర్నా చేసి ఉద్యమాన్ని ఆనాడు సాధన సమితి జేఏసీ నడపడం జరిగిందనీ గుర్తు చేశారు.దీని కోసం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాల యం నుంచి విజయవాడ కలెక్టర్ క్యాంప్ కార్యాలయం వరకు జరిగిన పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందనీ అన్నారు.ఆనాడు ఎమ్మార్వోలకి, సబ్ కల ెక్టర్ కి , ఉమ్మడి కృష్ణాజిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని అ న్నారు. ఈ పోరాటానికి సీపీఐ, జనసేన, తెలుగుదేశం, కాంగ్రెస్,బీజేపీ, సిపిఐ (ఎంఎల్ )బీఎస్పీ, హెల్పింగ్ హ్యాండ్స్, AISF,విద్యార్థి, కార్మిక, కర్షక ,రైతు,కుల సంఘాలు, అడ్వకేట్స్, స్కూల్ ,కాలేజి యాజమాన్యాలు,కళాకారులు,రచయితలు జేఏసీలో ఉండి పోరాటాన్ని పోరాటాన్ని నడపడంలో కీలకపాత్ర వహించాయ న్నా రు.ఈ పోరాటంలో వైఎస్ఆర్సిపి, సిపిఎం పార్టీలు కలిసి రాలేదనీ ,వైఎస్ఆర్సిపి ఈ పోరాటంలో కలిసి రాకపోగా ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న వారి పై ఆనాటి ఎంఎల్ఏ ఉన్న ప్రతాప్ అప్పా రావు అనేక విమర్శలు చేస్తూ అవహేళ న చేస్తూ మాట్లాడిన విషయం మనం దరికీ తెలుసు అని అన్నారు .ఏ పోరాట మైన ముందు అవహేళనలతో ప్రారంభ మై - అంతిమంగా విజయం సాధిస్తుంది అన్న విషయం చరిత్ర చెబుతున్న నిజం అని చెప్పారు.

కూటమి ప్రభు త్వం,ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు నూజివీడు ఎన్టీఆర్ జిల్లాలో కలుపు తామని హామీ ఇచ్చిన, నూజివీడు ప్రత్యేక జిల్లా కోసం ప్రతి పాదనలు పంపిన అది ఆనాటి జేఏసీ ఆధ్వర్యంలో జరిగినటు వంటి పోరాటాల ఫలితమే అని ఇది కార్యరూపం దానిస్తే నూజివీడు అభివృద్ధిలో దూసుకుపో తుందని తెలిపారు.

# విజ్ఞాన్స్‌లో ఘనంగా దాండియా ఉత్సవాలు



**గుంటూరు ,అక్టోబర్ 9( ఆంధ్రపత్రిక ):** చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో దసరా పండుగను పురస్కరించుకుని విద్యార్థులు దాండియా, బతుకమ్మ, గర్బా సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురిలో కలవలేక పోతున్నామకునే విద్యార్థులకు నవరాత్రుల్లో చేసే దాండియా, గర్బా నృత్యాలు కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. స్నేహితులు, బంధువులతో కలిసి నృత్యం చేయడం, సంతోషంగా గడపడం వంటివన్నీ మీలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని విద్యార్థులకు తెలియజేశారు. మీరు ఎంచుకున్న నృత్యం ఏ రూపంలో ఉన్నా... అందరితో కలిసి ఆడుతూ, పాడుతూ ఉంటే మీలోనూ బృంద స్ఫూర్తి పెరుగు తుంద న్నారు. ఈ విధంగా నృత్యాలు చేయడం వల్ల శరీరం మొత్తానికి వ్యాయా మంతో పాటు, గుండెకు రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ సంస్కృతి, సంప్రదాయాలను ఇదే విధంగా కొనసాగిం చాలన్నారు. ఆడపిల్లలు సల్లంగ బతకాలని కోరుతూ బతుకమ్మ పండుగకు ఆడపడుచులు ఊపిరి పోశారని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైద్య ఖర్చులకు నగదును అందచేసిన వేద సీడ్స్ ఎండీ డా.పి.చంద్రశేఖర్



**గుంటూరు ,అక్టోబర్ 9( ఆంధ్రపత్రిక ):** కుంచనపల్లి గ్రామానికి చెందిన బి.శ్రీనివాసరావు అనే వ్యక్తి వైద్య ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలను వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా.పి.చంద్రశేఖర్ బాధితుడు కుటుంబ సభ్యులకు బుధవారం వేద సీడ్స్ కార్యాలయంలో అందచేశారు. ఈ సందర్భంగా ఎండీ డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, సీట్ బెల్ట్ దరించాలని తెలిపారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందిని కోరారు. ఈ నెల మూడో తారీఖున కాజా టోల్ గేట్ వద్ద శ్రీనివాసరావుకు యాక్సిడెంట్ అయిందని, మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఓ ప్రైవేట్ హస్పిటల్ నందు చికిత్స చేయిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థిక తోడ్పాటును అందచేసిన వేద సీడ్స్ యాజమాన్యానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద సీడ్స్ హెచ్ ఆర్ జీఎం తోట రంగారావు, ప్రొడక్షన్ జీఎం గుడి సతీష్ కుమార్, పీఆర్ఓ ఇక్కుర్తి వెంకటేష్, గాజుల సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

# శరవేగంగా పూడిక తొలగింపు



**అద్దంకి ,అక్టోబరు 9(ఆంధ్రపత్రిక):**అద్దంకి మున్సిపాలిటీ పరిధిలో మురుగు కాలవలలో పూడిక తొలగింపు ప్రక్రియ గత వారం రోజుల నుండి వేగవంతంగా జరుగుతుంది మెయిన్ బజార్ వద్ద నుండి భవాని సెంటర్ వరకు రహదారికి ఇరువైపులా వాణిజ్య దుకాణాలు ఏర్పడ్డాయి మురుగు కాలువలపై శాశ్విత సిమెంట్ మూతలు వేశారు ఈ కారణంగా మురుగును తొలగించడం సాధారణ కార్మికులకు కష్టంగా మారినది పల్నాడు జిల్లా నుంచి ప్రత్యేక పారిశుద్ధ కార్మికుల ద్వారా గత వారం రోజుల నుండి ప్రత్యేక పారిశుద్ధ పనులు నిర్వహిస్తున్నారు ఇటీవల కాలంలో వాతావరణంలో మార్పు వర్షాల కారణంగా ప్రజలు విష జ్వరాలతో బాధపడుతూ ఉన్నారు పారిశుద్ధ్యం నిర్వహణ సక్రమ లేని కారణంగా దోమలు పెరిగి దోమ కాటు వలన డెంగ్యూ మలేరియా జ్వరాలు వస్తున్నాయి మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య పనులను నిర్వహిస్తున్నారు కా లువలలో పేరుకుపోయిన చెత్త మట్టి మురుగు తొలగించాలి అంటే ప్రత్యేక కార్మికుల అవసరం ఎక్కువగా ఉన్నది ఉన్న కార్మికులతోనే ఈ ప్రక్రియ వేగంగా జరుగుతున్నది నూతనం గా వచ్చిన మున్సిపల్ కమిషనర్ డి రవీంద్ర మాట్లాడుతూ పట్టణంలోని 20 వార్డుల నందు పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు .

# కోడూరు, ఉల్లిపాలెంలో 700 కేజీలు పిడిఎస్ రేషన్ బియ్యం పట్టివేత



**కోడూరు, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** అవనిగడ్డ నియోజకవర్గం కోడూరు మండలంలో కృష్ణాజిల్లా SP గంగాధరరావు ఆదేశాల ప్రకారం, అవనిగడ్డ DSP మురళీధర్ పర్యవేక్షణలో, అవనిగడ్డ CI యువ కుమార్ అధ్వర్యంలో, కోడూరు ఎస్ఐ చాణిక్య వారి సిబ్బందితో ది. 09.10.2024 వ తేదీన సుమారు ఉదయం 7:30 గంటలకు ఎస్ఐ చాణిక్యకి రాబడిన సమాచారం ప్రకారం ఉల్లిపాలెం తెలుగు తల్లి విగ్రహం వద్ద వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు PDS రైస్ ను ఆటోలో మరియు బైక్ మీద అక్రమంగా తరలిస్తుండగా, ఎస్ఐ చాణిక్య మధ్యవర్తుల సమక్షంలో వారిని అరెస్ట్ చేసి, ఆటోను మరియు మోటార్ సైకిల్ ను, 20 బియ్యపు మూటల లో, ఒక్కో మూటలో సుమారు 35 కేజీల బియ్యం కలిగి ఉన్న సుమారు 700 కేజీల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకుని వారి మీద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగినది.

# నియోజకవర్గ పేద ప్రజలకు బాసటగా ఎమ్మెల్యే గళ్ళ మాధవి



**గుంటూరు , అక్టోబర్ 9( ఆంధ్రపత్రిక ):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో సహాయం కోరి తన కార్యాలయంకు వచ్చే పేదలకు ఎమ్మెల్యే గళ్ళ మాధవి బాసటగా నిలుస్తున్నారు. బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.గుంటూరుకు చెందిన తురగ వెంకట పిచ్చయ్య కుమారుడు కరుణ్ కుమార్ కు రెండు కిడ్నీలు పాడయిపోయాయి మరియు హృద్రోగ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఈ బాలునికి వైద్య ఖర్చులు భరించలేకపోతున్నాం అని, తమ కుమార్తునికి ప్రభుత్వము నుండి వచ్చే పెన్షన్ ను కొత్తది మంజూరు చేయించి తమ కుటుంబాన్ని ఆదుకోవల్సిందిగా కోరారు. ఎమ్మెల్యే గల్లా మాధవి సానుకూలంగా స్పందించి ఖచితంగా ఆదుకుంటామని హమినిచ్చారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గమునకు చెందిన వేణు సిలివేరు, సుబ్రహ్మణ్యంలు వినికిడి,మూగ క్రీడాకారులు వీరు బీహార్ రాష్ట్రం పాట్నాలో అక్టోబర్ 13 నుండి 19వరకు జరిగే "ఇండియన్ డెఫ్ (వినికిడి) క్రికెట్ అసోసియేషన్ ఎనిమిదవ టీ- 20 సెలెక్ట్ అయ్యారు.ఆ పోటిలలో పాల్గొనేందుకు తీవ్ర ఆర్థిక కష్టాలు ఉన్నందు వలన తమకు ఆర్థిక సహాయం కోసం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి దృష్టికి తీసుకొని రాగా ప్రతిభకు ఆర్థిక కష్టాలు కారణం కాకూడదని తన వంతుగా రూ. 10,000/- రూపాయల చెక్కును బుధవారం తన క్యాంపు కార్యాలయంలో వారికి అందజేసారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం కూటమిదే

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్



**గుంటూరు , అక్టోబర్ 9( ఆంధ్రపత్రిక ):** గుంటూరు కృష్ణా జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను అఖండ మెజార్టీతో గెలిపిస్తామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు గుంటూరులో ఏసీ కాలేజీ ఎదురు గల రాష్ట్ర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నసీర్ మాట్లాడుతూ గత ఐదు ఏళ్ల పాలనలో యువత ఉద్యోగాలు లేక నిర్వీర్యం అయిపోయారని ఆరోపించారు జగన్ రెడ్డి అరాచకాల వలన అన్ని వర్గాల ప్రజలు తీర్వ అవస్థలకు గురయ్యారని ఏ ఒక్క రంగంలో కూడా అభివృద్ధికి నోచుకోలేదని తెలిపారు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన కొనసాగుతుందని అన్నారు చంద్రబాబు వందరోజు పాలనలో సంక్షేమం అభివృద్ధి పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రజలందరూ ఎంతో సంతోషంగా ఉన్నారని ఆయన అన్నారు కూటమి ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లోనే మెగా డీఎస్సీ ద్వారా16.347 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేశామని ఎమ్మెల్యే నసిర్ తెలిపారు రానున్న మార్చి నెలలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు డిగ్రీ పూర్తిచేసిన యువత ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు గుంటూరు కృష్ణ పట్టబద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి అలపాటి రాజా ను భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కి కానుకగా ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో, కోటా పిచ్చిరెడ్డి, వంగర ఏడుకొండలు, వేల్చూరి కిరణ్, జిలాని, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజయవాడ హెడ్ పోస్ట్ ఆఫీస్‌ను విజయవాడ జనరల్ పోస్ట్ ఆఫీస్‌గా పేరు మార్పు



**విజయవాడ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** విజయవాడ ప్రపంచ తపాలా దినోత్సవం సంద ర్భంగా జాతీయ తపాలా వారోత్సవాలు జరుగుతు న్నా యని విజయవాడ రీజియన్ పోస్టుమాస్టర్ జనరల్ డి ఎస్ విఆర్ మూర్తి తెలిపారు. గాంధీ నగర్ పోస్ట్ ఆఫీస్ నందు బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విజయవాడ హెడ్ పోస్ట్ ఆఫీస్ ను విజయవాడ జనరల్ పోస్ట్ ఆఫీస్ గా పేరు మార్చడం జరిగిందని పేర్కొన్నారు. ఈసందర్భంగా స్విస్ రాజధాని బెర్ న్ యూనివర్సల్ పోస్టల్ యూనియన్ స్థాపన వార్షికోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 9న ప్రపంచ తపాల దినోత్సవాన్ని జరుపుకుంటామని 1869లో జపాన్లోని టోక్యోలో జరిగిన యుపియు కాంగ్రెస్ దేనిని ప్రపంచ తపాలా దినోత్సవంగా ప్రకటించిందని అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు తపాలా వేడుకల్లో ఉంటున్నాయని అనేక దేశాల్లోని పోస్ట్ కొత్త పోస్టల్ ఉత్పత్తులు మరియు సేవలను పరిచయం చేయడానికి లేదా ప్రచారం చేయడానికి ఈవెంట్లు ఉపయోగించుకుంటున్నారు అని తెలిపారు. ఇండియా పోస్ట్ సాంకేతిక అంశాలను అప్ గ్రేడ్,అభివృద్ధి చేయడం ద్వారా కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు తన ఇంటర్ పేసును మారుస్తూ, అభివృద్ధి కోసం మౌలిక సదుపాయాలను అందించడం ద్వారా గతంలో కంటే ఈరోజు మరింత ముఖ్యమైన పాత్రను కలిగి ఉందని అన్నారు. 2024 లో యూనివర్సల్ పోస్టల్ యూనియన్ తన 150వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటుందని అన్నారు. అంతేకాకుండా జాతీయ తపాలా వారోత్సవాలు కోసం రోజువారి ప్రోగ్రాం లు జరుగుతున్నాయని అన్నారు. మళ్లీ ఉత్తరాల రాద్దాం, అక్షరాలను మళ్లీ మంచి భావనతో యువతకు పిలుపునిద్దామని ఆయన అన్నారు.

అక్టోబర్ 13వ తేదీన గుంటూరులో 'ఇండియా పోస్ట్ రన్ "అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని ప్రజలతోపాటు ఇండియా పోస్ట్ కుటుంబ సభ్యులలో ఆరోగ్య అవగాహన కల్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ తమ్మసాని చంద్రశేఖర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపర్ఇంటెండెంట్ ఎం. నరసింహస్వామి, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, సీనియర్ పోస్టుమాస్టర్ ఫణి ప్రసాద్, డిప్యూటీ సూపర్ ఇంటెండెంట్ ఆసిఫ్, సాంబశివరావు పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడిపితే చట్టపరమైన చర్యలు

## ఎస్సై కే విజయ్ కుమార్



**దొనకొండ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :**దొనకొండలో ఆటోలు నడుపు తున్న వారిని పిలిపించి దొనకొండ రైల్వే స్టేషన్ న్ సరౌన్ లో ఆటో డ్రైవర్లకు ఆటో ఓనర్లకు కొద్దిపాటి మినీ లారీలను అవ గాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రకాశం జిల్లా దొనకొండ లో రైల్వే స్టేషన్ సమీపంలో ఆటోలు పరిమితికి మించి ప్రజలను ఎక్కించుకొని పోవ టం మితిమీరి వేగంతో నడుపుతూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లయితే చట్టపరమైన తీసుకుంటామని వారికి పళ్ళు సూచనలు అవగాహన కల్పించారు.

నిబంధనలకు విరుద్ధంగా ఆటోల లో, ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి వాహనాల్లో ప్యాసింజర్ ను గుంపులు గుంపులుగా ఎక్కించుకోకుండా అర్హత కలిగిన పత్రాలను బండ్లోనే ఉంచుకోవాలని అన్నారు.ప్రజల ప్రాణాలు ఎంతో ముఖ్యమైనవని నియమిత సంఖ్య కంటే ప్రయాణికులను ఎక్కించుకొని ప్రమాదాలకు కారా ణాలు కాకుడదన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఓనర్లు మరియు పోలీస్‌శాఖ సిబ్బంది పాల్గొంటున్నారు.

# సీతారాం ఏచూరికి ఘన నివాళి



**బాపట్ల అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** భారతదేశంలో లౌకిక పరిరక్షణయే సీతారాం ఏచూరి కి నిజమైన నివాళి అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. రమాదేవి అన్నారు బుధవారం బాపట్ల ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన సీతారాం ఏచూరి సంస్కరణ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రమాదేవి మాట్లాడుతూ దేశంలో ప్రస్తుతం బిజెపి అవలంబిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను అనేక పార్టీలను కూడగట్టి లౌకిక పరిరక్షణకు పోరాటం చేయడంలో కీలకమైన పాత్ర పోషించిన ఏచూరి ప్రస్తుతం లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన చూపిన మార్గాన్ని రాబోయే కాలంలో వామపక్ష పార్టీలు లౌకికవాదులు నడపడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్రంలో సనాతన ధర్మంతో ముందుకు వచ్చిన వారు అధికారం లక్ష్యంతో కుర్చీ కోసం సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకొస్తున్నారని చెప్పారు. వీరికి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టలేదనీ, విశాఖ స్టీల్ ప్లాంట్, వరదల వల్ల వేలాది మంది నష్టపోయారని వాటి గురించి మాట్లాడకుండా ప్రజలను పక్కదారి పట్టించటానికి సనాతన ధర్మం అనే పేరుతో బిజెపి వీళ్ళని వస్తువుగా వాడుకుంటుందని విమర్శించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ విజయకుమార్ మాట్లాడుతూ ఏచూరి జేఎన్టీయూలో వేసిన బీజం నేటికీ ఆ సంస్థలో అభ్యుదయ భావాలతో విద్యార్థులు ముందుకు నడుస్తున్నారన్నారు. విద్యార్థి లోకంలో ప్రశ్నించే స్వభావాన్ని అలవర్చటానికి అందరూ కృషి చేయాలని... నేటి బాలలే రేపటి పౌరులు అనే పదం గా విద్యార్థుల్లో లౌకిక తత్వాన్ని దేశ పురోగతిని అర్థమయ్యే పద్ధతిలో విద్యార్థులను చైతన్యం చేయాలన్నారు. ఆ విధంగా చేయటమే ఏచూరి కి నిజమైన నివాళి అని అన్నారు. న్యాయవాది జెడ్ బాషా మాట్లాడుతూ పాలస్తీనా పై దుర్మార్గంగా ఇజ్రాయిల్ దాడులు చేస్తా ఉంటే భారతదేశంలో దానికి వ్యతిరేకంగా అనేక శక్తులను కూడగట్టి పాలస్తీనా సంఘీభావాన్ని కూడగట్టడంలో ఏచూరి ప్రముఖ పాత్ర పోషించారన్నారు. సుమారు 50,000 మంది పైగా పాలస్తీనాలో చిన్నారులు మహిళలు చనిపోయారని, దీనికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాబోయే కాలంలో ప్రజలను ఐక్యం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు కిషోర్ బాబు మాట్లాడుతూ భారత దేశంలో పెట్టుబడి దారీ వ్యవస్థ అందర్నీ నడుపుతుందని దీంట్లో ఎవరికీ మినహాయింపు లేదన్నారు. ఆ పెట్టుబడీ దారి వ్యవస్థ రూపు మాపాలనే సంల్పంతో కామ్రేడ్ ఏచూరి పని చేశారని వారికి నిజమైన నివాళి అర్పించడం అంటే దేశంలో సమ సమాజ స్థాపన వారికి నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ బాబురావు జన విజ్ఞానం అధిక నాయకులు రామారావు భాస్కర రావు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న వైద్య ఖర్చులను ఎదుర్కొనేలా ఎస్బీఐజి హెల్త్ సూపర్ టాప్-అప్' పాలసీ






**విజయవాడ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** ప్రముఖ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ తమ నూతన 'ఎస్బీఐజీ హెల్త్ సూపర్ టాప్-అప్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఈ ప్లాన్ ను తమ ప్రాథమిక ఆరోగ్య బీమా పాలసీతో పాటుగా దీనిని పాలసీదారులు ఎంచుకోవచ్చు. తమ ప్రస్తు త పాలసీని మెరుగుపరుచుకోవాలని కోరుకునే వ్యక్తులకు, వారి నిర్దిష్ట అవస రాలకు అనుగుణంగా వారి కవరేజీని పొందేందుకు ఇది అనుమ తిస్తుంది. వ్యక్తులు ఊహాతీత వైద్య పరిస్థితిని ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేం దుకు అవసరమైన ఈ పాలసీ భరోసాను అందిస్తుంది. ఈ ప్లాన్ 5 లక్షల నుండి 4 కోట్ల వరకు బీమా మొత్తంతో రెండు ప్లాన్‌లను అందిస్తోంది. అలాగే, ఇది అధిక నికర విలువ గల వ్యక్తులు లేదా విస్తృతమైన బీమా కవరేజీని కోరుకునే కుటుంబాల అవసరా లను తీరుస్తుందని ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ చీఫ్ ప్రొడక్ట్ అండ్ మార్కెటింగ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం బ్రహ్మజోస్యుల వెల్లడించారు.

# శ్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలి

## -మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగులమూడి రాజు



**కంకిపాడు,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** దళితవాడల శ్మశానవటికలకు అవసరమైన భూములను కేటాయించాలని మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తాసిల్దార్ భావన్నారాయణను కలిసి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజు విలేకరులతో మాట్లాడుతూదళితవాడలకు 80 శాతం శ్మశానవాటికలకు స్థలాలు లేవని డొంకలు, రహదారులు అంచుల్లోనే ఖననం,(అంతిక్రియలు) చేయాల్సి వస్తుందని అన్నారు. దళితవాడల శ్మశానవాటికలకు భూమి సేకరించాలని ప్రభుత్వం ఆదేశించిన ఫలితం లేకుండా పోతుందని అన్నారు. మండలంలో ఉన్న దళితవాడలకు భూమి సేకరించి నిధులు కేటాయించి బోరు, షెడ్డు నిర్మాణం ద్వారా అభివృద్ధి చేయాలని శ్మశానం లేని చోట శ్మశాన వాటికలు ఏర్పాటు చేసి ఉన్న శ్మశానవాటికులను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అలాగే ఇళ్ల స్థలాలు లేని పేదవారిని గుర్తించి వారికి స్థలాలు ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు ఇచ్చిన చోట ఇంకా రోడ్లు, మంచినీరు ,డ్రైనేజీ సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసామన్నారు. కార్యక్రమంలో మాల మహానాడు గన్నవరం నియోజకవర్గ అధ్యక్షులు సరిహద్దు ఆంథోని,రాపల్లి విల్సన్,తదితరులు పాల్గొన్నారు.

# అమెజాన్ ఇండియాలో అంతరాయం లేని విక్రేత అనుభవపు హామీ



**విజయవాడ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** పండుగ సీజన్ ప్రారంభం కావడంతో, తన ఉద్యోగులు, అసోసియేట్‌లు, భాగస్వాములను పండుగ సమయంలో, అంతకు మించి వేగవంతమైన, నమ్మదగిన వినియోగ దారుని, విక్రేత అనుభవాలను అమెజాన్ ఇండియా వేడుక చేసుకుంటోంది. అమెజాన్‌లో సీనియర్ మేనేజర్, మార్కెటింగ్, సెల్లర్ సక్సెస్ రిషి సైకియా, ఆరేళ్లుగా కంపెనీలో పని చేస్తూ, కంపెనీ వృద్ధికి సహకరించారు. ఐఐఎం బెంగుళూరు నుంచి ఎంబీఏతో పాటు సేల్స్, మార్కెటింగ్, జనరల్ మేనేజ్‌మెంట్‌లో రిషికి ఉన్న నైపుణ్యంతో పాటు ఆయనకు ఉన్న సుసం పన్నమైన వ్యాపార చతురతను, భారతదేశంలోని వినియోగదారు ల్యాండ్‌స్కేప్‌పై లోతైన అవగాహనను పెంపొందించుకోవడానికి వీలు కల్పించింది. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు వంటి నగరాల్లో నిర్వహించిన విధులు ఆయన 20 ఏళ్ల అనుభవాన్ని సుసంపన్నం చేసింది. పండుగ సీజన్ వంటి అధిక డిమాండ్ ఉన్న సమయాల్లో అమెజాన్ కస్టమర్ సెంట్రిక్ మిషన్‌కు మద్దతు ఇస్తుందని రిషి వివరించారు.

# మద్యం దుకాణాలు దరఖాస్తుల తేదీ పొడగింపు



**పొన్నూరు, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మద్యం దుకాణాల దరఖాస్తుల తేదీ నీ ఈ నెల 11 వరకు పొడిగించడం జరిగిందని పొన్నూరు ప్రొహిబిషన్ అం డ్ ఎక్సైజ్ సీఐ ఎం. రమేష్ బాబు విలేకరులకు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీతో గడువు ముగుస్తుందనగా ప్రభుత్వము మరో రెండు రోజులు గడువు ను పెంచిందని చెప్పారు. కావున ఔత్సా హికు లు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆన్లైన్ ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. పొన్నూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయం పరిధిలోని 12 దుకాణాలకు దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి

## - చిట్టి పాలెంలో నిర్వహించిన వనం మనం కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలోని చిట్టి పాలెం గ్రామంలో నిర్వహించిన వనం- మనం కార్యక్రమంలో పాల్గొన్నారు. తన చేతులమీదుగా మొక్కలు నాటారు. పలువురు చిన్నారులకు మొక్కలు పంపిణీ చేసారు. మొక్కలు నాటడం వలన రానున్న రోజుల్లో ప్రగతి బాటలో పయనిస్తామని అన్నారు. లయన్స్ క్లబ్ గుడివాడ, మచిలీపట్నం వారి సంయుక్త సారథ్యంలో మొక్కలు, దుప్పట్లు పంపిణీ చేశారు. లైన్స్ క్లబ్ యొక్క సేవలు అభినందనీయమని తాను లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు కూడా క్లబ్ తరఫున అనేక మంచి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేసుకున్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవడం పట్ల మంత్రి కొల్లు రవీంద్ర కృతజ్ఞతలు తెలిపారు.

# పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహించాలి



**బాపట్ల, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక):** పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు బాపట్లలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. పంచాయితీ వారోత్సవాలపై జిల్లా, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్ర మాలన్నింటిని పండుగ వాతావరణంలో ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రజా ప్రతినిధుల భాగ స్వామ్యంతో కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గ్రామాలలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డులను విధిగా ఏర్పా టు చేయాలన్నారు. పంచాయితీలలో చేపట్టే పనులకు అధికారికంగా ఆమోదం లభించిం దన్నారు. ఈ నేపథ్యంలో భూమి పూజ చేసే కార్యక్రమాల ఫోటోలను తప్పనిసరిగా పోర్టల్ లో నిక్షిప్తం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో జయప్రదం చేయాలన్నారు. గ్రౌండింగ్ చేసిన పను లన్నీ జియోట్యాగ్ చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం నిధుల అనుసంధానంతో చేపట్టే పనులు గ్రామాలకు స్థిరాస్తిగా నిలిచి పోతాయని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. పంచాయతీశాఖ ద్వారా రూ.76.66 కోట్ల నిధులతో 670 పనులు చేస్తున్నారన్నారు. ఆ పనులకు అధికారికంగా అనుమతులు లభించడ ంతో ఆన్ లైన్ లో నిక్షిప్తం చేశామన్నారు. పంచాయతీలోని సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధులు వస్తాయన్నారు. ఉపాధి హామీ పథకం కింద మరో 564 పనులు మంజూరు కాగా రూ.11.91 కోట్ల నిధులతో పనులు చేపడుతున్నామన్నారు. తాజాగా మరో 130 పను లకు అధికా రికంగా ఆమోదం తెలిపినట్లు వివరించారు. చేపడుతున్న అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. వీక్షణ సమావేశంలో డిపిఓ ప్రభాకర్, డ్వామా పిడి విజయ లక్ష్మి, పి ఆర్ ఎస్ఈ హరే రామ కృష్ణ, డి ఎల్ డి వో సువార్త, మండలాల నుంచి ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# పేదలకు దుప్పట్లు పంపిణీ



**బాపట్ల, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల శాంతి సేవ సంఘం ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. బుధవారం మండల పరిధిలోని మచ్చా వారి పాలెం గ్రామంలో శాంతి సేవా సంఘం నిర్వాహకులు పిట్టు సుబ్బారెడ్డి , మచ్చ శ్రీనివాస్ రెడ్డిలు నిరు పేదలకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమ సేవా సంఘం ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. తమ గ్రామంలో పేదలకు ఆదుకోవాలని మంచి ఉద్దేశంతో శాంతి సేవ సంఘాన్ని తన మాతృమూర్తి పేరుపై ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, చదువుకు సహకారం అందిస్తూ వస్తున్నామన్నారు. చిన్ననాటి నుంచే పేదలకు సేవ చేయాలని తనకు ఉండేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిట్టు రవి వర్ధన్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి సాగులో నీటి యాజమాన్యం కీలకం



**పొన్నూరు,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** వరి సాగులో నీటి యాజమాన్యం చాలా కీలక భూమిక పోషిస్తుంది అని మండల వ్యవసాయ శాఖ అధికారి దేగల వెంకట్రామయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో పొలం పిలుస్తుంది.కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ రైతు విభాగం ప్రధాన కార్యదర్శి బోర్రు రామారావు హాజరయ్యారు.రైతు సోదరులకు వరి పైరుకు పొటాష్ వాడకం యొక్క ప్రయోజనాన్ని తెలియజేయడమైనది. వరి చిరు పొట్ట దశలో ప్రతి ఒక్కరూ ఎకరాకు 20 నుండి 25 కిలోలు పొటాష్ 25 నుండి 30 కిలోల యూరియా చల్లుకోవాలని తెలియజేశారు. వరి సాగులో నీటి యాజమాన్యం చాలా కీలక భూమిక పోషిస్తుంది. నాటు వేసిన దగ్గర నుండిచిరు పొట్ట దశ వరకు వరిలో నీరు ఆరు తడిలా అందించాలని తెలియజేశారు. దీనివల్ల పిలకల సంఖ్య అధికంగా పెరుగుతుంది. తద్వారా దిగుబడి పెరుగుతుంది.

పొటాష్ వాడకం ద్వారా చీడపీడల ఉధృతి తెగుళ్ళ ఉధృతి తగ్గుతుంది. తద్వారా ఖర్చును తగ్గించవచ్చు అని తెలి పారు.రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు వ్యవసాయ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని రైతులు ఆర్థిక పరిపుష్టి సాధించాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది డివి సుబ్బారావు , సింహాద్రి ,సురేష్ బాబు రైతులు పాల్గొన్నారు.

# శ్రీవీరబాబుస్వామి దసరా ఉత్సవాల్లో ఎమ్మెల్యే సుజనా



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 9, (ఆంధ్రపత్రిక) :** తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్దనున్న శ్రీ వీరబాబు స్వామి ఆలయంలో దసరా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బుధవారం విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ఆలయాన్ని సందర్శించి సరస్వతి మాత రూపంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా సుజనా భోజనం వడ్డించారు. కార్యక్రమంలో వీరబాబు స్వామి వారి దేవస్థానము అధ్యక్షులు బసవరాజు, సెక్రెటరీ గొంట్ల మోహన్ రావు, ట్రెజరర్ వీరబాబు, కోశాధికారి బచ్చు వెంకటేశ్వరరావు , కూటమి నేతలు ఎంఎస్.బేగ్, అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు సాగు తగ్గించి అపరాలు సాగు పెంచాలి



**అద్దంకి (కొరిశపాడు) అక్టోబర్ 9( ఆంధ్రపత్రిక ):** రైతులు పొగాకు సాగు తగ్గించి అపరాలు పంటలు సాగు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కె ధనరాజ్ సూచించారు. దేనువకొండ మరియు గోపాలపురం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లో మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన ఆరోగ్యం దెబ్బతింటుందని సాగు తగ్గించాలని,ఎక్కువ విస్తీర్ణం లో సాగు చేయడం వలన ధరలు కూడా తగ్గ వచ్చని దీని ద్వారా రైతులు నష్టపోవడానికి అవకాశం ఉందని తెలిపారు. పొగాకు బదులు ఆరుతడి పంటలైన శనగ, మొక్కజొన్న, మిను ము,జొన్న పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్ర మం లో వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచి నట్లు తెలిపారు .

కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాయి తీ పై అందిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమం లో వ్యవసాయ విస్తర ణ అధికారి కోటేశ్వరరావు, దేనువకొండ గ్రామ సర్పంచ్ తుపా కుల పద్మ,గ్రామ వ్యవసాయ సహాయకులు శేషయ్య, వీరేష్ రాఘవయ్య,నరసింహారావు, యర్రా చలపతి రావు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండు రేవుల నుంచి ఉచిత ఇసుక



**బాపట్ల, అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** ఉచిత ఇసుక విధానంలో జిల్లాలో రెండు ఇసుక రేవుల నుంచి ఇసుక తొవ్వకానికి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారి కంగా ఆమోదం తెలిపారు. ఉచిత ఇసుక విధానంపై జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జరిగింది. కృష్ణా నది పరివాహక ప్రాం తాలైన కొల్లూరు మండలంలోని జువ్వలపాలెం, గాజుర్లంక గ్రామాలలో ఇసుక లభ్యత ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రకటించారు. ఒక్కొక్క రేవు వద్ద 74 వేల టన్నులకు పైగా ఇసుక లభ్యత ఉన్నట్లు తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్ 40 ఆధారంగా రేవుల నుంచి ఇసుక తొవ్వడానికి ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. ఏజెన్సీ ఎంపిక ప్రక్రియ టెండర్ దశలో ఉందన్నారు. గురువారం సాయంత్రం టెండర్ దరఖాస్తులు గడువు ముగుస్తుందని తెలిపారు. ఇసుక రేవుల వద్ద అక్రమ తొవ్వకాలు నియంత్రించాలని ఆదేశించారు. ఇసుక అక్రమ తొవ్వకాలు, రవాణా అరికట్టడానికి ఇద్దరు ఉప తహసిల్దారులు, ముగ్గురు ఆర్ఐలు, పోలీసులను కలిసి కమిటీగా నియమించామన్నారు. నిరంతరం నిఘా, పర్యవేక్షణ ఉంటుందని చెప్పారు. 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. 9 చెక్ పోస్టుల వద్ద తనిఖీలు ఉండాలన్నారు. ఇసుక కొనుగోలుపై రూపొందించిన ప్రత్యేక యాప్ పై సచివాలయాల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ఉచిత ఇసుక విధానాలు ప్రజలకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, మైన్స్ ఏడి రాజేష్, అనుబంధ శాఖల అధికారులు, ఆర్ డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# దూర విద్య విద్యార్థులకు గుడ్ న్యూస్

## 10 సైన్స్ కోర్సులకు యుజిసి డెబ్ అనుమతి ఈనెల 31 తేదీ దరఖాస్తుల స్వీకరణకు గడువు

## దూర విద్య కేంద్రం సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు వెల్లడి.



**గుంటూరు ,అక్టోబర్ 9( ఆంధ్రపత్రిక ):** ఆంధ్రప్రదేశ్లోని రాజధాని వర్సిటీ గా విరాజిల్లుతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. సైన్స్ కోర్సులు చదవాలని ఆకాంక్షతో ఉన్న ఉద్యోగులు, గృహిణులు, విద్యార్థుల కు సువర్ణ అవకాశం లభించింది. విద్యాభివృద్ధికి అనుగుణంగా వర్సిటీ యాజమాన్యం తగు ప్రయత్నాలు చేపట్టింది. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యు జి సి), పరిధిలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్) కు సైన్స్ కోర్సుల కొనసాగింపు కోసం దరఖాస్తులు అందించారు. పరిశీలించిన డెబ్ తాజాగా 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 10 సైన్స్ కోర్సులకు అనుమతించారు. అవి. ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సైన్స్, సైకాలజీ, స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్స్, మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, జువాలజీ, బోటనీ కోర్సులకు అనుమతులపించింది. ఈ సందర్భంగా దూర విద్య కేంద్రం సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్స్ కోర్సులు పూర్తి చేయాలనుకున్న వారికి సదవకాశమని తెలిపారు. పది కోర్సులకు దరఖాస్తు చేసుకోగా అన్ని కోర్సులకు అనుమతి లభించడం సంతోషమని తెలిపారు. ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తులను అందజేయవచ్చని వెల్లడించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు, రెక్టార్ ఆచార్య రత్నశిలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్ లు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో కు కృతజ్ఞతలు తెలిపారు. సైన్స్ కోర్సుల అనుమతి కోసం కృషిచేసిన దూర విద్య కేంద్ర డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు, సిబ్బందిని వారు అభినందించారు. అనంతరం డెబ్ నుండి వచ్చిన పత్రాన్ని వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో దూర విద్య కేంద్రం సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, వర్సిటీ ఉద్యోగ సంఘ నాయకులు రాధాకృష్ణ, అకాడమిక్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి దేవిగా భక్తులను అనుగ్రహించిన బంటుమిల్లి కనకదుర్గమ్మ



**బంటుమిల్లి ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** బుధవారం అమ్మ వారి మూలా నక్షత్రం సందర్భంగా కృష్ణా జిల్లా, బంటుమిల్లి శ్రీ కనక దుర్గ దేవాలయంలో శ్రీ సరస్వతీ దేవి పూజలు ఘనంగా జరిగాయి. అలంకార దాతలు అమ్మవారి సేవకులు ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులు,మరియూ నీలిపూడి వాస్తవ్యులు బుద్దన సత్యనారాయణ దంపతులు. కాగా ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు, శ్రీమతి జానకీ లక్ష్మి దంపతులు పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, బలపాలు, పలకలు, పంపిణీ చేశారు. అదేవిధంగా అర్చకులు, సేవకులు, పలువురు మహిళలకు నూతన వస్త్రాలు, సంభావన అందచేశారు. ఎస్.ఎస్.ఆర్.బంధువులు ఆరిమండ్ల అంజనీ దేవి, రావినూతల శారద, రావినూతల నందిని తదితరులు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్త శ్రీ గరికిపాటి కూనారావు దేవాలయం అభివృద్ధి కార్యక్రమాల విషయం గురించి వివరించారు.

# శ్రీసరస్వతీదేవిగా దర్శనమిచ్చిన చిట్టినగర్ అమ్మవారు

## అమ్మవారిని దర్శించుకున్న రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్‌పర్సన్ అంజనా సిన్హా





**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 9, (ఆంధ్రపత్రిక) :** స్థానిక చిట్టినగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దసరా మహోత్సవంలో భాగంగా బుధవారం అమ్మవారు శ్రీ సరస్వతీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. మూలా నక్షత్రం కావడంతో తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శ్రీ సరస్వతి దేవి అలంకారంతో దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలు నిర్వహించారు. అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్ పర్సన్ అంజనా సిన్హా అమ్మవారిని దర్శించుకున్నారు ఆమెకు దేవస్థానం పాలకమండలి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు, కార్యదర్శి మరుపిళ్ల హనుమంతరావు, గౌరవాధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా మహోత్సవాల సందర్భంగా ప్రతినిత్యం వేలాది మంది భక్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుంటున్నారని చెప్పారు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాలకు భక్తుల నుంచి విశేష స్పందన లభిస్తుందని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఉపాధ్యక్షులు బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్ (రాజా), శీరం వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, తొత్తడి భరత్ కుమార్ , పోతిన సాంబశివరావు, భోగవల్లి శ్రీధర్ , ముదిలి గణేష్, బంక హనుమంతరావు, ఈది ఎల్లా రాజారావు, పిళ్లా విజయ్ కుమార్, మజ్జి శ్రీనివాసరావు పోతిన వెంకట ధర్మారావు, గూడేల రామకృష్ణ, కామందుల నరసింహారావు, తమ్మిన సూర్యకుమారి, పసుకు రమ,తదితరులు పాల్గొన్నారు.

# వరదబాధితులకు నిత్యావసర సరకుల పంపిణీ



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 9, (ఆంధ్రపత్రిక) :** వరద బాధితులకు సహాయార్థం బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అమరావతి సెంటర్ కొంతమంది సభ్యుల సహకారంతో బుధవారం కేఎల్ రావు పార్కు వద్ద సరస్వతీ ప్లాజా అపార్ట్మెంట్ వద్ద ఆంధ్రప్రదేశ్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ లయన్ అత్తులూరి నాగమల్లేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు చేతులు మీదుగా వరద బాధితులకు నిత్యవసర సరుకుల కిట్లను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిల్డర్స్ నాయకులు మధుసూదన్ రెడ్డి , బలివాడ శివకుమార్ పట్నాయక్,రాజశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల మున్సిపల్ కమిషనర్ గా రఘునాధ రెడ్డి



**బాపట్ల ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల మున్సిపల్ కమిషనర్ గా జి రఘునాథరెడ్డి బుధవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఇప్పటివరకు ప్రొద్దుటూరు మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై బాపట్లకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో పారిశుద్ధ నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పని చేస్తానన్నారు. అలాగే మౌలిక సదుపాయాల కల్పనలో ధనవంతు కృషి చేస్తారని చెప్పారు. పట్టణ అభివృద్ధికి ప్రజల సహకారంతో ముందుకు వెళతానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం అధికారులు సిబ్బంది కొత్తగా వచ్చిన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గ్రామ పరిపాలన పై శిక్షణా కార్యక్రమం



**బాపట్ల ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం గ్రామ పంచాయతీ పరిపాలన పై శిక్షణ కార్యక్రమం జరిగింది.స్తానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉప సర్పంచులకు, వార్డు సభ్యులకు గ్రామపంచాయతీ పరిపాలన గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో బి. బాబురావు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ నిర్వహించవలసిన ప్రాథమిక విధులు త్రాగు నీరు సరఫరా ,పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యం తోపాటు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల అమలు, తీరుతెన్నులు గురించి వివరించారు. స్థానిక పరిపాలనలో ఉప సర్పంచులు, వార్డు సభ్యులు క్రియాశీలకంగా వ్యవహరించాలని చెప్పారు.పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అక్టోబర్ 14 నుండి 21 వరకు జరగనున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు.పరిపాలన అధికారి కె. లావణ్య, పంచాయతీ కార్యదర్శులు , రిసోర్స్ పర్సన్స్ పల్నాటి శ్రీరాములు, బి. సుధాకర్, జున్ను మరియమ్మ, కరిముల్లా, సాయి పవన్ తదితరులు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

# వృత్తి విద్యా కోర్సుల ద్వారా అపార అవకశాలు



**బాపట్ల ,అక్టోబర్ 9 (ఆంధ్రపత్రిక) :** వృత్తి విద్యా కోర్సుల ద్వారా అపాల అవకాశాలు ఉంటాయని బాపట్ల జిల్లా విద్యా శాఖా అధికారీ కే. నారాయణ రావు అన్నారు.బుధవారం బాపట్ల మండలం నంది రాజు తోట హరిత పల్లవం గార్డెన్స్ లో వ్యవసాయ వృత్తి విద్యా కోర్సుల్లో భాగంగా ఇంటర్న్షిప్ చేస్తున్న యాజలి జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులను కలిశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మొక్కలు , గ్రాఫ్టింగ్,బయో ఫెస్టి సైడ్స్ తయారీ,నర్సరీ ప్లాంటింగ్ లాంటి ఎన్నో అంశ్యా లు నేర్చుకున్నారు.ఒకేషనల్ ట్రైనర్ సీ.అర్పిత ,నర్సరీ యాజమాన్యం పీ.లక్ష్మీ విద్యార్థుల కు తగు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో మొత్తం 31 పాఠశాలల్లో ప్రతి పాఠశాలకు ఒకటి రెండు చొప్పున పది రకాల వృత్తి విద్యా కోర్సులు జరుగుతున్నాయని చెప్పారు.వీటికి అనుబంధంగా మరో ఐదు స్పోక్ పాఠశాలాల్లో ఈ ఏడాది నుంచి వృత్తి విద్యా కోర్సులు ప్రవేశ పెట్టామని తెలిపారు. కోర్సులో విద్యార్థులకు పదో తరగతి మాదిరిగానే సర్టిఫికెట్ ఆధారిత పరీక్షలు జరుగుతాయని వెల్లడి చేశారు. ఆ సర్టిఫికెట్ ద్వారా ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాదిక్, విద్యార్థులు పాల్గొన్నారు.













దసరా ఉత్సవాల్లో ఇంద్రకీలాద్రిపై ఏడో రోజు మూలా నక్షత్రంలో సరస్వతీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ..

సరస్వతీ దేవిఅవతారం కావడంతో అక్షరాభ్యాసాలు చేపట్టిన భక్తులు

తెప్పోత్సవానికి సిద్ధమైన పడవ

ఆంధ్రపత్రిక ఫొటోలు: సిహెచ్.విజయభాస్కర్

# ఎవరెస్ట్ అధిరోహణకు ఎస్ఆర్ఎం విద్యార్థులు

- నేడు వర్సిటీ ఆవరణలో బేస్ క్యాంప్ యాత్ర ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరవుతున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత



**అమరావతి, అక్టోబరు 9 (ఆంధ్రపత్రిక):**ఏపీ ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ విద్యార్థులు మరో సాహసోపేత యాత్రకు శ్రీకారం చుట్టారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు వీరు సన్నద్ధమయ్యారు. వీరితో పాటు పలువురు అధ్యాపకులు సైతం యాత్రలో పాల్గొంటున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు యూనివర్సిటీ ఆవరణలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్రను రాష్ట్ర హెూం శాఖా మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తొలిసారి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు బయలుదేరిన యూనివర్సిటీగా ఎస్ఆర్ఎం గుర్తింపు పొందుతుంది. విద్యార్థులకు ఉన్నత చదువులతో పాటు శాస్త్రీయ పరిశీలన, క్షేత్రస్థాయి పర్యటనలు ఎంతో అవసరమని ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ భావిస్తోంది. ఇంజనీరింగ్ విద్యార్థుల్లో మానసిక స్థయిర్యం, ధృఢత్వం పెంపొందించే క్రమంలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్రకు వర్సిటీ నిర్ణయం తీసుకుంది. యూనివర్సిటీలోని ఎంటర్ప్రెన్యూర్ అండ్ ఇన్నోవేషన్ విభాగం ఆధ్వర్యంలో యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు జరిగాయి.

**మొత్తం 18 మంది:**

ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్రకు యూనివర్సిటీ నుంచి మొత్తం 18 మంది బయలుదేరుతున్నారు. నాలుగుల నెలల కిందటే వీరిని ఎంపిక చేసి అధిరోహణకు అవసరమైన అన్ని రకాల శిక్షణలు అందించారు. ఇందు కోసం ప్రత్యేకంగా శిక్షకులను ఏర్పాటు చేశారు. ట్రెక్కింగ్, వాకింగ్, స్నో హైకింగ్తో పాటు తక్కువ ఆక్సిజన్ ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో నేర్పారు. ముందుగానే నేపాల్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు అవసరమైన అనుమతులు తీసుకున్నారు. ప్రతి రోజూ 5 నుంచి 8 కిలోమీటర్లు నడిచే సామర్థ్యాన్ని యాత్రలో పాల్గొనే వారికి పెంచారు. కొండపల్లి, నిడమర్రు, మంగళగిరి వంటి కొండలను తక్కువ వ్యవధిలో ప్రయాస లేకుండా ఎక్కడం నేర్పారు. తక్కువ ఉష్ణోగ్రతలున్న మంచు కొండల్లో శ్వాస సంబంధమైన ఇబ్బందులు తలెత్తకుండా వైద్యుల సలహాలను తీసుకున్నారు. యాత్రలో పాల్గొంటున్న విద్యార్థులకు ముందస్తు వైద్య పరీక్షలు జరిపించారు. మంచు కొండల్లో సులభంగా ఎక్కేందుకు దోహదపడే హైకింగ్ షూస్, హైకింగ్ పోల్‌లను కూడా సమకూర్చుకున్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ను చేరుకునే క్రమంలో విద్యార్థులు మొత్తం 134 కిలోమీటర్ల మేర నడవాల్సి ఉంటుంది. 5600 మీటర్ల ఎత్తును అధిరోహించాల్సి ఉంటుంది.

**నేడు హోం మంత్రి చేతుల మీదుగా:**

గురువారం ఉదయం యూనివర్సిటీకి విచ్చేస్తున్న రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత జెండా ఊపి విద్యార్థుల ఎవరెస్ట్ యాత్రను ప్రారంభించనున్నారు. ఉదయం 9




గంటలకు మంత్రి హాజరై యాత్రలో పాల్గొంటున్న వారికి ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన కిట్స్, మెడల్స్ను ప్రదానం చేస్తారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, సీఎల్ఎం డైరెక్టర్ అనూప్, ఎంటర్ ప్రెన్యూర్ డైరెక్టర్ సిద్ధార్థ శంకర్ త్రిపాఠీ తదితరులు కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

**మానసిక స్థైర్యం పెంచేందుకే:**

విద్యార్థుల్లో దేనినైనా సాధించగలమన్న నమ్మకం, విశ్వాసం పెరగాలి. అప్పుడే వారిలో మానసిక స్థయిర్యం పెరిగి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకుంటారు. ఇందుకోసం విద్యార్థులను క్షేత్రస్థాయి పర్యటనలకు సిద్ధం చేస్తున్నాం. ఈ నెల 10న యాత్ర ప్రారంభమై 28న ముగుస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారి ఎవరెస్ట్ యాత్రకు బయలుదేరుతున్న విద్యార్థులు ఎస్ఆర్ఎం వర్సిటీ వారే కావడం మాకు గర్వకారణం. బేస్ క్యాంప్‌లో ఏపీ ఎస్ఆర్ఎం జెండాను ఎగురవేస్తాం.

# ఎస్ఆర్ఎంలో ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్

- స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్స్ జట్టుకు రోలింగ్ ట్రోఫీ




**అమరావతి,అక్టోబరు 9 (ఆంధ్రపత్రిక):** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మూడు రోజులుగా జరుగుతున్న ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు బుధవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. ఎస్ఆర్ఎం వర్సిటీలోని ఇంటర్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్స్ జట్టు విజేతగా నిలిచి ఓవరాల్ రోలింగ్ ట్రోఫీ ని కైవసం చేసుకుంది. బుధవార సాయంత్రం ఆడిటోరియంలో విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత ఫిట్నెస్ ఇన్ఫ్లుయెన్సర్ నవీన్ చారి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. వర్సిటీ పరిధిలోని స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్, స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ కు చెందిన 2247 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రా ర్ డాక్టర్ ప్రేమ్ కుమార్, డీన్లు డాక్టర్ సీవీ టామి, డాక్టర్ విష్ణుపథ్, సీఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశి, పంకజ్ బల్వేరియాలు విజేతలకు మెడల్స్ ప్రదానం చేశారు.



బుధవారం విజయవాడ నగరంలోని దట్టంగా మేఘాలు కమ్ముకున్న దృశ్యం







ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గ ఆలయంలో దసరా ఉత్సవాల్లో భాగంగా కనకదుర్గ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు







ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com